www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా...

గురువారం, జూలై 17, 2025 RNI No : TGTEL/25/A1676 సంపుటి : 1 |సంచిక : 13 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలి..

● మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి ● పలు వివరణలతో సమగ్ర లేఖ.. చట్టానికి డిమాండ్ ● పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో రాజకీయ ప్రాధాన్యత



**న్యూఢిల్లీ, జులై 16:** జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హోదా పునరుద్ధరణే అవుతుందని వివరిం చారు. 21 నుంచి ఆరంభమ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో

మిగతా2లో...





- బనకచర్లపై చర్చ జరగలేదు
- కృష్ణా జలాల వినియోగంపై టెలీమెట్రీ యంత్రాలు
- ఇరు రాష్ట్రాల జల్‌శక్తి అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కమిటీ
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం
- జీఆర్ఎంబీ తెలంగాణలో.. కేఆర్ఎంబీ ఆంధ్రప్రదేశ్‌లో..
- కేసీఆర్ చేసిన అన్యాయాలను సరి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం
- భేటీలో తీసుకున్న నిర్ణయాలన్నీ తెలంగాణ విజయమే
- ఇరు రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని కొందరు చూస్తున్నారు
- వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవడమే మా అజెండా
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

# జల వివాదాల శాశ్వత పరిష్కారానికి కృషి

**విశ్వంభర, ఢిల్లీ:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న జల వివాదాల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గోదావరి, కృష్ణా... వాటి ఉప నదులపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు... నిర్మాణ ప్రతిపాదనల్లో ఉన్న ప్రాజెక్టులు, ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల్లోని వివిధ అంశాల పరిశీలనకు ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, జల్‌శక్తి అధికారులతో కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని సీఎం వెల్లడించారు. జల్‌శక్తి కార్యాలయంలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు, ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. జల్‌శక్తి, ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కమిటీ గోదావరి, కృష్ణా నదుల నీటి కేటాయింపులు, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నసమస్యలను ఆ కమిటీ పరిశీలించి చర్చిస్తుందని సీఎం వెల్లడించారు. ఆ తర్వాత ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై పైస్థాయిలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. కృష్ణా నది జలాల్లో ఏ రాష్ట్రం ఎంతమేర నియోగించుకుంటున్నదనే విషయంపై టెలిమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని తాము ప్రతిపాదించగా... దానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించిదన్నారు. ఈ రకంగా ఒక సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు భద్రతకు సంబంధించి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ), ఇతర సంస్థలు

మిగతా2లో...



2లో

## చైనా పర్యటనకు ప్రధాని మోడీ!

# 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు కావాలి

■ అంతవరకు తెలంగాణ జాగృతి పోరాటం ■ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి ■ రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా ఇవ్వాలి ■ కేవియట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే ప్రభుత్వంపై ఉద్యమిస్తాం ■ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**విశ్వంభర, హైదరాబాద్ :**25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. వార్డు మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు 25 వేల మంది బీసీ బిడ్డలకు రాజకీయ పదవులు దక్కితే అందులో సగం పదవులు ఆడబిడ్డలకే వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఇప్పటి వరకు రాజకీయంగా ఎలాంటి అవకాశం దక్కని కులాలకు రాజకీయ రిజర్వేషన్ల ఫలాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమూ అందులో సబ్ కోటా కల్పించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని.. అది కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ



తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని, దానికి వెంటనే ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికి అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను

మిగతా2లో...



# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

## - మరో 24 మంది మృతి

**లాహోర్, జులై 16:** పాకిస్థాన్‌లో భారీ వర్షాలతోపాటు వరదలు ముంచెత్తుతున్నాయి. వర్షాల సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో పంజాబ్ ప్రావిన్స్‌లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మృతుల సంఖ్య ఇప్పటికి 140 కు పెరిగింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా లాహోర్, పంజాబ్ లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని,

మిగతా2లో...



2లో

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

# వైశ్యులకు భారతీయ జనతా పార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైశ్యులకు సముచిత ప్రాధాన్యత కల్పించాం
- మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త
- వైశ్య రాజకీయ రణభేరి కి అవోపా సంపూర్ణ మద్దతు
- రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్
- రణభేరి గోడ పత్రికను ఆవిష్కరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త









**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**
జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులకు వాటా కల్పించాలి. ఈడబ్ల్యూ ఎస్ లో వర్గీకరణ తేవాలి. వైశ్య కమిషన్‌ను ఏర్పాటు చయాలి. కులగణన నివేదికలోని అగ్రవర్ణాల వివరాలు కులాల వారీగా ప్రకటించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యం కల్పించాలి. స్కిల్ యూనివర్సిటీలో వైశ్యులకు 25శాతం సీట్లు కేటాయించాలి. విదేశీ విద్యా సహాయ నిధిని ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు అందించాలి. వైశ్య బంధు ప్రారంభించాలి అనే డిమాండ్లతో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆగస్టు 3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా నిర్వహించ తలపెట్టిన వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్లను రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల బుధవారం ఆవిష్కరించారు. వైశ్యులకు భారతీయ జనతా పార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తాం: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రికను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు తమ జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కావాలని కోరడం న్యాయమైన డిమాండ్ అని అన్నారు. వైశ్యులకు భారతీయ జనతా పార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్త, కొదుమూరి దయాకర్, బుక్కా ఈశ్వరయ్య, కొత్త రవి కుమార్ వేమల మురళిధర్, కాచంకృష్ణమూర్తి, గజవాడ సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైశ్యులకు సముచిత ప్రాధాన్యత కల్పించాం:మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తబీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో వైశ్యులకు రాజకీయ పదవుల్లో సముచిత స్థానం కల్పించామని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. బుధవారం వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీతో పాటు 7 కార్పోరేషన్లు, 11 మున్సిపాలిటీల ఛైర్మన్ పదవులు కల్పించామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్యులకు ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. ఈకార్యక్రమంలో డా.కాచం సత్యనారాయణ గుప్త, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. వైశ్య రాజకీయ రణభేరి కి అవోపా సంపూర్ణ మద్దతుః రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్‌వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని అవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ పిలుపునిచ్చారు. వైశ్య రాజకీయ రణభేరికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అవోపా సభ్యులు భారీ సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్త, కొదుమూరి దయాకర్, బుక్కా ఈశ్వరయ్య, మురళి, రమేష్ ప్రవీణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**రణభేరి గోడ పత్రికను ఆవిష్కరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త...**
వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రికను ఇంటర్నేషనల్ వైస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు తమ జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కావాలని కోరడం న్యాయమైన డిమాండ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్త, కొదుమూరి దయాకర్, బుక్కా ఈశ్వరయ్య, కొత్త రవి కుమార్ వేమల మురళిధర్, కాచంకృష్ణమూర్తి, గజవాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

- ☛ కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- ☛ పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ☛ ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి,జూలై16:** మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న

మిగతా2లో...

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# జల వివాదాల శాశ్వత పరిష్కారానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపిన వివరాలపై చర్చించి మరమ్మతుల విషయాన్ని ప్రస్తావించగా.. మరమ్మతులు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించిందని సీఎం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం... తర్వాత కాలంలో జరిగిన అపెక్స్ కమిటీలో గోదావరి నది యాజమాన్య బోర్డు, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాలను ఒక్కో రాష్ట్రంలో ఒక్కోటి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారని.. గోదావరి నదియాజమాన్య బోర్డును తెలంగాణలో, కృష్ణా నది యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని ఈ రోజు సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. బనకచర్లకు సంబంధించి తాము చేసిన ఫిర్యాదులపై కేంద్ర ప్రభుత్వం పరిధిలోని సంస్థలు స్పందించి అభ్యంతరాలు చెప్పినందున ఆ అంశమే ప్రస్తావనకు రాలేదని ఓ ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులిచ్చారు. కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదాత్తం చేసి అన్యాయం చేశారని.. వాటిని పరిష్కరించడానికి విధివిధానాలను ముందుకు తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.. టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటు, శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించడం తెలంగాణ విజయమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ కాదని చెప్పారు.భేటీలో తీసుకున్న నిర్ణయాలన్నీ తెలంగాణ విజయమే. అనుమానించుకుంటూ పోతే ముందుకు సాగలేం. సమస్యలను పరిష్కరించుకునేందుకే ఉన్నాం.. గొడవలు పెట్టుకునేందుకు కాదు. ఇరు రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని కొందరు చూస్తున్నారు. వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవడమే మా అజెండా”అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చర్చలు సహృద్భావ వాతావరణంలో జరిగాయని సీఎం తెలిపారు. సుహృద్భావం వాతావారణం చెడిపోతే బాగుండునని కొంతమందికి ఉందని... వారిని చూసి జాలిపడడం తప్ప ఏం చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. “తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదన్నారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా వాళ్లు (బీఆర్ఎస్‌ను ఉద్దేశించి) ఏ సమస్య పరిష్కరించలేకపోయారని.. వాళ్ల దుఃఖాన్ని, బాధను తాము అర్థం చేసుకుంటామని సీఎం వ్యాఖ్యానించారు. వాళ్లకు సమాధానం ఇవ్వడానికి తాము లేమని, తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా తామున్నామని.. పరిపాలన ఎలా చేయాలో తమకు తెలుసని సీఎం తెలిపారు. వివాదాలు చెలరేగకుండా సమస్యలను శాశ్వత పరిష్కారం చూపడం తమ బాధ్యతని సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, అభిషేక్ మను సింఘ్వీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, డాక్టర్ కడియం కావ్య, సురేష్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు.



# 5 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు కావాలి

పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియెట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతమన్నారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోందన్నారు. పెండింగ్ లో ఉన్న రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు–చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్ద మనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూని ఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగిం చాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు–, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు– చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయం లో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు–ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు– వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్‌ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు– కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్,జూలై16: భవిష్యత్ లో ఏర్పడే విద్యుత్ డిమాండ్ ను అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీడీసీఎల్ లో విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభి వృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు అత్యంత నాణ్యమైన కరెంట్ ను రెప్పపాటు కాలంకూడా అంతరాయం లేకుండా ప్రజలకు అందిస్తున్నాం అని చెప్పారు. గత ఏడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికం అని అన్నారు.గత ఏడాది మార్చి 8న 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఏర్పడిన ప్పటికీ రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 2024 నుంచి 9.8 శాతం చొప్పున పెరుగుతోందని.. 2034 నాటికి ఇది 33,773 మెగావాట్లకు చేరు కునే అవకాశం ఉందని కేంద్ర సంస్థలు విశ్లేషించినట్టు తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కొరత నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 12.5 మిలియన్ యూనిట్ల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 16 మిలియన్ యూనిట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెన్యూవబుల్ ఎనర్జీపై పూర్తిగా దృష్టి సారించాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷–లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు–బడులుగా మళ్లించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు–బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు– ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు–బడులుగా మళ్లించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది.

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు.గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.శ్రీనగర్‌లో కూడా మోడీ ఇదేచెప్పారని, పార్లమెంట్‌లో చెప్పినట్లుగానే ఈ హామీ నిలబెట్టుకుంటామని కేంద్రం చివరికి సుప్రీంకోర్టుకు కూడా తెలియచేసుకుందని ఇరువురు నేతలు తెలిపారు. సాధ్యమైనంత వరకూ తొందరల్లోనే పునరుద్ధరణ జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ ప్రాంతీయుల హక్కులు వారి భూములు, గుర్తింపు, వారి సాంస్కృతిక విశిష్టతల పరిరక్షణకు ప్రత్యేకించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవల్సి ఉంది. ఇది ఈ యుటిని రాజ్యాంగపు ఆరో షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ నేతల లేఖ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఖర్గే, రాహుల్ ప్రధానికి తెలియచేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన స్పందించారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోడీ!



న్యూఢిల్లీ,జులై 16: ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో చైనాకు వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) సదస్సులో భారతదేశం తరఫున ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం ఉంది. రష్యా అధినేత పుతిన్ ఇతర ప్రముఖ నేతలు హాజరయ్యే సమ్మిట్‌లో భారత ప్రధాని ప్రాతినిధ్యం కీలక పరిణామం కానుంది. 2019 తరువాత మోడీ చైనాకు వెళ్లడం ఇదే తొలిసారి అవుతుంది. 20 దేశాల నేతలు పాల్గొనే సదస్సు నేపథ్యంలోనే భారత్ చైనా ద్వైపాక్షిక సంబంధాల విషయం కూడా ప్రస్తావనకు వచ్చే వీలుంది.గల్వాన్ లోయ వివాదం ఇప్పుడు దలైలామా ఉదంతం ఇతర విషయాల దశలో ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లడం కీలక పరిణామమే కానుంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల మోతల దశలో షాంఘై సదస్సు కీలక అంతర్జాతీయ స్థాయి సమ్మేళనం అవుతుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి ఆసియాలో పరస్పర సహకారం దిశలో చైనా బీ భారత్‌లు ముందుకు సాగేందుకు కూడా ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందని భారత దౌత్యవర్గాలు విశ్లేషించాయి. చైనా పర్యటనకు ముందు ప్రధాని మోడీ జపాన్‌లో పర్యటిస్తారు. ఆగస్టులోనే ఈ పర్యటన ఉంది. ఆసియా దౌత్య రంగంలో ప్రధాని మోడీ చైనా జపాన్ పర్యటన పట్ల అంతర్జాతీయ ఆసక్తి ఏర్పడింది.

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం వరకు ఇవి కొనసాగుతాయని అధికారులు చెప్పారు. లాహోర్‌లో పిడుగు పడి ఇళ్ల పైకప్పులు కూలిన మూడు సంఘటనల్లో 12 మంది చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. థోకర్ నియాజ్ బెయిగ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది.ఫైసలాబాద్‌లో ముగ్గురు, పాక్‌పట్టమ్‌లో ఒకామె, ఇద్దరు పిల్లలు చనిపోయారు. షేక్‌పుర, భక్కర్, బాహవలినగర్, షక్కోట్‌ల్లో ఒక్కొక్కరు వంతున ఒకారోలో ఇద్దరు ఇళ్లు కూలి చనిపోయారు. మంగళవారం నేషనల్ డైసాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) వర్షాల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసింది. జూన్ 26 నుంచి ఈ సంఘటనల్లో 116 మంది చనిపోయారని తెలిపింది. పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం నవాజ్ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

**● పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి**



హైదరాబాద్,జూలై16: ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు–లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ అన్నారు. మహాత్మా ఫూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.

## సమస్యలపై డిఈతో బిజెపి నేతల భేటీ..



**విశ్వంభర, నెల్లికుదురు:** మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం విద్యుత్ సమస్యలపై బిజెపి మండల అధ్యక్షులు చందు రాజు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ నేతృత్వంలో నేతలు డివిజనల్ ఇంజనీర్ ను బుధవారం కలిసి వివరించారు. ఈ సందర్భంగా డిఈని శాలువాతో సత్కరించారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని డిఇ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నెల్లికుదురు మండల నాయకులు. తోట రమేష్. కొండ సంపత్ రెడ్డి ఆకుల సోమయ్య యాదవ్, తోట సురేష్, వరిపెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## వినతులు స్వీకరించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ నుండి జోధ్పూర్ కు డైరెక్ట్ రైలు సౌకర్యం గురించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ను కలసిన రాజస్థానీ కమ్యూనిటీకి చెందిన వివిధ సంఘాల సభ్యులు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ బుధవారం సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో హైదరాబాద్‌లో ఉన్న రాజస్థానీ కమ్యూనిటీకి చెందిన వివిధ సంఘాల సభ్యుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వీరిలో హైదరాబాద్ కిరానా మర్చంట్ అసోసియేషన్‌బీ మహేశ్వరి సమాజ్ హైదరాబాద్ – సికింద్రాబాద్‌బీ కుమావత్ సమాజ్ తెలంగాణబీ తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ మహేశ్వరి సభబీ అఖిల భారతవర్షియ మహేశ్వరి మహాసభ మరియు హైదరాబాద్ – సికింద్రాబాద్ (జిల్లా) మహేశ్వరి సభ ఇతరులు ఉన్నారు . హైదరాబాద్ నుండి జోధ్‌పూర్‌కు కొత్త డైరెక్ట్ రైలు సర్వీసును ప్రవేశపెట్టాలని సభ్యులు అభ్యర్థించారు. రాజస్థాన్ నుండి ఉపాధి, వ్యాపారం, విద్యా ప్రయోజనాల కోసం హైదరాబాద్‌లో స్థిరపడిన పెద్ద సంఖ్యలోని ప్రజలకు ఈ డైరెక్ట్ రైలు సర్వీసు ప్రయోజనకరంగా ఉంటుందని మరియు డైరెక్ట్ రైలు సర్వీసు వారి స్వస్థలాలకు వెళ్లడానికి ఆర్థికంగా, సౌకర్యవంతంగా , సురక్షితంగా ప్రయాణ అవకాశాన్ని అందిస్తుందని వారు తెలియజేశారు. వారి విన్నపాలను విని రైల్వే బోర్డు కు పంపిస్తానని హామీ ఇచ్చారు.

## 100మందికి అన్నదానం



**విశ్వంభర, నార్కట్ పల్లి:** నార్కేట్ పల్లి వాస్తవ్యులు ఆర్యవైశ్యులు పసునూరి సంపత్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. సంపత్ మాట్లాడుతూ నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం 321 రోజున ఈ కార్యక్రమం చాలా గొప్పది అని నమ్మి, అందుకే నా పుట్టినరోజు న ఇంత మంది నిరుపేదల ఆకలి తీర్చినందుకు ఎంతగానో సంతోషిస్తున్నాను. ఈ సంస్థ కీ దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి




**విశ్వంభర, బషీర్ బాగ్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఆప్ రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో బీసీ ల రిజర్వేషన్ల అంశాన్ని తమ స్వార్థిపూరిత రాజకీయ కోణంలో ఆలోచించకుండా బీసీలకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధితో ముందడుగు వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా ను రాష్ట్ర గవర్నర్ ఆమోదించాలని, తదుపరి చట్టం తీసుకవచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ చెప్పారు. బీసీలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లోఉన్న బిల్లులను తక్షణమే ఆమోదం పొందేలా రాష్ట్రంలోని బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీ లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని అయన డిమాండ్ చేసారు. తమిళనాడు తరహా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చాలని అప్పుడే వారికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీ లను అన్యాయం చేయాలనీ ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు.

## కారోబార్ సంఘం జిల్లా అధ్యక్షులుగా ముత్యాల చంద్రకాంత్



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం :** కారోబార్ బిల్ కలెక్టర్ సంఘం జిల్లా అధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ముత్యాల చంద్రకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనపై ఉన్న నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలోని గ్రామపంచాయతీ కారోబార్ బిల్ కలెక్టర్ల సమస్యల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైన కారోబార్ జెఏసి కమిటీకి ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉండి సమస్యల పరిష్కారం కోసం కలిసి పోరాడుదాం అని సభ్యులకు భరోసా ఇచ్చారు.

# మంచి ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ పేషంట్లకు న్యూట్రిషియన్ కిట్లను పంపిణీ చేసిన కలెక్టర్**

**విశ్వంభర, హనుమకొండ :** క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారి సహకారంతో 20 న్యూట్రిషియన్ కిట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టీబీ పేషంట్ల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం గా మందులను వేసుకోవాలని, అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని అన్నారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని వారికి చికిత్స సమయంలో పోషణ సహకారంను అందించినట్లయితే సమాజంలో క్షయ వ్యాధిని నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని దానికి అందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్, ప్రసన్నకుమార్, మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ మహేష్, జిల్లా టిబి కోఆర్డినేటర్లు సుష్మ , నగేష్, సూపర్వైజర్ విజయ్ హెల్త్ విజిటర్ అంజమ్మ సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలి

**వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు**

**విశ్వంభర, హనుమకొండ:** హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో బుధవారం ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించి వర్షన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసన్ పర్తి మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ప్రమాదభీమా, రుణభీమా, మహి ళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసి బస్సుకు అద్దె చెల్లింపులు, నూతన రేషన్ కార్డు ల అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేం ద్రాలు, ఆర్టీసి బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళ సంఘాలకు రూ.10 లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా రూ.22 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ. 40.కోట్ల 45 లక్షలు, వడ్డీ లేని రుణాలు రూ.7 కోట్ల 76 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3532 మహిళా సంఘాలలో 39,212 మంది సభ్యులున్నారని తెలిపారు. మహిళలు తలుచుకుంటే చేయలేనిది ఏమీ ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యాభ్యాసం వరకు అన్నింటిలోనూ మహిళలు ముందుంటారని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యాపార వేత్తలుగా తయారు చేయన్నున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తికి వాణిజ్య, వ్యా పార, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. మ హిళా సంఘాల ద్వారా 3 కోట్ల రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంట్స్ హసన్ పర్తిలో ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా



ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చేల చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హసన్ పర్తి, పర్వతగిరి, వర్షన్నపేట లోని 3 మహిళా సమాఖ్యలకు కోటి 18 లక్షల వ్యయంతో 3 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి మహిళలచే ఆర్టీసీ కు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిఆర్డీవో ఆధ్వర్యంలో 16 కేంద్రాల ద్వారా165 మందికి మహిళలకు కట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తుస్తున్నామని, రెండు వందల లోపు ఉచిత విద్యుత్తు, రూ. ఐదు వందలకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాపీ, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 1010 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 3850 మందిని అదనంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసి మొత్తం 4860 నూతన రేషన్ కార్డులు సభా వేదిక ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు .ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి నాకంటూ సొంత ఇల్లు ఉండాలి అనేది కల గానే మిగలకుండా ఇందిరమ్మ ఇండ్లను విడతల వారిగా మంజూరు చేస్తూ నిరుపేదల కలలను నిజం చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మహిళలు రానున్న రాజకీయాల్లో మహిళలకే ప్రాధాన్యం ఇచ్చుటకు ముఖ్యమంత్రి కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా క్యాంటీన్లు, వడ్డీలేని రుణాలు, దాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టు పనులతో పాటు త్వరలో వర్ధన్నపేట మండలం లోని కాత్రియాల మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మహిళా సాధికారితకు టీం వర్క్ పని చేయాలనికలెక్టర్ పిలుపునిచ్చారు . సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ల ద్వారా కిషోర్ బాలికల పథకం కొనుగోలు కేంద్రాలు ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్, సోలార్ ప్యానల్స్, పెట్రోల్ బంక్ ల వంటి పథకాలు మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం మహిళ శిశు అభివృద్ధి శాఖ, డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో యూనిసెఫ్ %చీ+వా% ఆధ్వర్యంలో స్నేహ (సొసైటీ ఫర్ న్యూట్రిషన్ ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ యాక్షన్) కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం మధ్యాహ్నం బోజన పథకంలో ఉపయోగించే పప్పులు కూరగాయలు తదితర గ్రాసరీస్ లను మహిళా సంఘాల ద్వారా సేకరించుటకు ఒక వినూత్న ప్రయత్నా న్ని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి ద్వారా మరణించిన వారి కుటుంబాలకు భీమా క్రింద 27 మందికి 32 లక్షలు, 2497 ఎస్ హెచ్ జి లకు 7.76 కోట్ల రూపాయల వడ్డీలేని రుణం, 609 ఎస్ హెచ్ జి లకు రూ 40.47 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కులను, నూతన రేషన్ కార్డుల ను ఎమ్మెల్యే, కలెక్టర్ లు లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా పర్వతగిరిలో రూ 4 కొట్ల 76 లక్షల విలువగల రెండు వ్యవసాయ గోడౌన్ల ను మండల మహిళ సంఘానికి, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ మహిళ రైతులకు కేటాయించిన మంజూరు పత్రం అందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలచే ప్రదర్శించిన ఉత్పత్తులను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ప్ డైరెక్టర్ నవీన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీవోలు కౌసల్యాదేవి, మెనూ శ్రీను, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తహశీల్దార్లు, ఎంపీడీవోలు, నాలుగు మండలాల సింగిల్ విండో చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలి

**నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**విశ్వంభర. మహేశ్వరం :** కందుకూరు మండలం నేదునూరు గ్రామం లో ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రామం లో ఇప్పటికే 111 ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు అవగా ఇంకా కొత్తగా 57 మందికి నిజమైన పేదవాళ్లకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు ప్రోసిడింగ్ పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రతి పేదవాళ్లకు గూడు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం. త్వరలోనే ఇంకా ఇంద్రమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు మంజూరు అవుతాయి .అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్మెంట్ బిల్లులు మంజూరు అయినందుకువీటికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి



పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి రాజేష్ గౌడ్,మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగాళ్ల పుష్ప దర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి, కందుకూరు మండల్ మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, చెన్నకేశవుల గుడి ఆలయం చైర్మన్ రూపు చందర్, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, మాధవరెడ్డి, వరికుప్పల బాబు,అంకగల్ల సంజీవ, మల్దేవి శ్రీశైలం, వరికుప్పల రవి,ఎర్ర నరసింహ, ఎగిరిశెట్టి శంకర్,ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్లు అంకగల్ల బాలయ్య, నీరటి నాగరాజు, గంగుల సంజీవ రెడ్డి, వి మంజుల, గడిగే మంగమ్మ, యూత్ అధ్యక్షులు శివ శంకర్, బైకం లోకేష్,బీసీ సెల్ అధ్యక్షులు బోయ భాస్కర్,కే మహేష్,ఎన్ శ్రీహరి,ఎన్ శ్రీరాములు,ఏ పాండు,ఎర్ర యాదయ్య, ఏ వెంకటయ్య, మల్ల గల రాజు, మల్ల గల శ్రీశైలం, సాటు రాములు,రంగని నరసింహ, గుజ్జ శివారెడ్డి, దామోదర్, కృష్ణ గౌడ్,రంగని భూమయ్య ఇంద్రమ్మ ఇండ్లు లబ్ధిదారులు, మహిళలు గ్రామ పంచాయతీ సిబ్బంది పుణ్యమూర్తి మహేందర్, ఎగిరి శెట్టి యాదయ్య, నాగని యాదయ్య,మిద్దె నర్సింహా,ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కో-లివింగ్ హాస్టల్స్ ను వెంటనే తొలగించాలి

**విశ్వంభర, హైదరాబాద్:** ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఐటి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని కో – లివింగ్ హాస్టల్స్ పేరిట విద్యార్థి, యువత జీవితాలు నాశనం చేస్తున్నారని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఓయూ జేఏసీ నాయకులన్నారు. బుధవారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఓయూ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) జితేందర్ ను కలిసి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో కొ లివింగ్ హాస్టల్స్ (యువతి యువకులు కలిసి ఉండే హాస్టల్స్ ) తెలంగాణ రాష్ట్రం లో పెరిగిపోతున్న గన్ కల్చర్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత మాట్లాడుతూ హైదరాబాదు నగర నడిబొడ్డున నగర శివారులలో ఇటీవల కాలంలో పాశ్చాత్య విష సంస్కృతి పెరిగిపోతున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుపేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలను లక్ష్యంగా చేసుకొని హైదరాబాదు మహా నగరానికి ఉన్నత విద్య ఉపాధి కోసం వస్తున్న వారే లక్ష్యంగా కో లివింగ్ హాస్టల్స్ విష సంస్కృతి ద్వారా యువతి యువతను ఆఫర్ల పేరిట ఆకర్షించి అనేక రకాలైన మోసాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇవే కాకుండా కో-లివింగ్ హాస్టల్స్ లో మాదకద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్) వాడకం పెరిగిపోతుంది, తద్వారా యువతీ యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయని, నగర శివారులో ఎటువంటి పరిమిషన్స్ లేకుండా కో లివింగ్ హాస్టల్స్ నడుపుతున్నారు, పుట్టగొడుగుల్లా గల్లీకో హాస్టల్ పేరిట పర్మిషన్ లేకుండా లాభాలే ధ్యేయంగా యదేచ్ఛగా నడిపిస్తున్నారు. కావున పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న అక్రమ హాస్టల్స్ మీద తక్షణమే మీరు ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి మీద ప్రత్యేక బృందాల చేత తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాల మీద తగు చర్యలతో పాటు కేసులు నమోదు చేయాలని,ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్ లేని కొంతమంది వ్యాపారస్తులు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులతో కుమ్మక్కై, అక్రమ గన్ కల్చర్ వాడకం ద్వారా రాష్ట్రంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. విపరీతంగా నేరాలు పెరిగిపోతున్న సందర్భంగా అక్రమ మారణాయుధాల రవాణా మీద దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఎనుగంటి రాజు నేత, చెరుకు మణికంఠ, ఏకుల జగన్, ఇమ్మడి మహేష్, గద్దె మహేష్, సత్తూరి శ్రీశైలం, గోవింద్ సురేష్ తదితరులు హాజరయ్యారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం




**విశ్వంభర, సూర్యాపేట:** లయన్స్ క్లబ్ అఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారు ఎడవెల్లి గ్రామం ఈరోజు బుధవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో 8 మంది ని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లారు. లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ చిలుముల శ్రీనివాస రెడ్డి,మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, డాక్టర్ క్రాంతి,విజన్ టెక్నాషియన్ బంగారు స్వాతి, క్యాంపు ఇంచార్జి వీరేంద్ర చారీ పాల్గొన్నారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# కార్మికుల ప్రాణాలకు విలువేది..!

ఈ దేశ అభివృద్ధి శ్రామికుల చెమటతో నిర్మితమైంది. కానీ ఆ శ్రమకు గౌరవం దక్కని పరిస్థితిలో వారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే విధంగా వ్యవస్థలు రూపుదిద్దుకుంటున్నాయి. దీనికి ప్రధాన కారణం %-% అవినీతి అధికారులు. ప్రభుత్వ పనుల నాణ్యత, భద్రతా ప్రమాణాలు, కార్మిక సంక్షేమం అన్నింటిపై పర్యవేక్షణ ఉండాల్సిన అధికారం అధికారులదే. కానీ నిబంధనలకు బదులుగా లంచాలను ప్రామాణికంగా అంగీకరిస్తున్న ఈ వ్యవస్థలో, కార్మికుల ప్రాణాలు విలువ లేకుండా పోతున్నాయి.చాలా పనులలో మౌలిక భద్రతా ప్రమాణాలు పాటించకుండా, తక్కువ నాణ్యత కలిగిన పరికరాలు వాడటం, నిర్దిష్ట శిక్షణ లేకుండానే కార్మికులను ప్రమాదకరమైన పనులకు దించే దృశ్యాలు రోజూ వార్తల్లో కనిపిస్తున్నాయి. ఇది కేవలం కాంట్రాక్టర్లు మాత్రమే చేస్తున్న పని కాదు, వారి పైన కనుసన్నలుగా ఉండాల్సిన అధికారులు కూడా తాము తీసుకున్న లంచాల కారణంగా కళ్లు మూస్తున్నారు.అవినీతికి బలైపోయే ప్రతి పర్మిట్, అప్రూవల్ వెనుక ఓ కార్మికుని ప్రాణం ఉన్నట్టే. ఇటువంటి వ్యవస్థలో కార్మికులు కేవలం శ్రమికులుగా కాదు %-% నిత్యం మృత్యుతో పోరాడే యోధులుగా మారిపోయారు. నిర్మాణ రంగం, మైనింగ్, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ప్రాజెక్టులు %-% ఎక్కడ చూసినా ఇదే దుస్థితి.

ప్రతీ ఉద్యోగి సురక్షితంగా ఇంటికి చేరే హక్కు కలిగి ఉండాలి. కానీ మనదేశంలో కార్మికుల ప్రాణాలను అధికారుల లంచఖాతాలకే తాకట్టు పెట్టిన పరిస్థితి నెలకొంది. కేవలం ఒక్కో అవినీతి చర్యే అనేక కుటుంబాల ఆశలను చంపేస్తోంది.కాబట్టి ఈ వ్యవస్థపై ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది. భద్రతా ప్రమాణాలు పాటించకుండా పనులు మంజూరు చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి. లేదంటే అవినీతి అధికారుల దోపిడీకి కార్మికుల ప్రాణాలు ఇలా ఏటా బలైపోతూనే ఉంటాయి. ఇకప్రతి ప్రమాదం వెనుక ఒక తీరని బాధ ఉంటుంది. మరణించిన వారి కుటుంబాల కన్నీటి వెనుక ఓ శాశ్వతమైన లోటు ఉంటుంది. కానీ ప్రభుత్వ యంత్రాంగానికి ఈ బాధలు ఎప్పటికీ పట్టనట్లే ఉంది. తాజాగా హైదరాబాద్ గుల్జార్ హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాదం, సంగారెడ్డి పాశమైలారం పారిశ్రామిక వాడలో సోమవారం సంభవించిన ఘోర ప్రమాదం కార్మికుల ప్రాణాల విలువను ఎలుగెత్తి చూపిస్తున్నాయి. అందరూ చూస్తుండగానే సుమారు 40మంది కార్మికులు అగ్నికి ఆహుతయ్యారు. 10 మంది తీవ్ర గాయాలతో ప్రాణాలతో పోరాడుతున్నారు. కానీ ఈ దుర్ఘటనలకు బాధ్యులెవరు? ఎందుకు పరిశ్రమలపై నిరంతర తనిఖీలు జరగడం లేదు? ఫైర్ సేఫ్టీ లేకుండా వందలాది కంపెనీలు ఎలా నడుస్తున్నాయి?. ఇండస్ట్రీలు స్థాపనకు ముందుగా అనుమతులు ఇవ్వడమే కాకుండా, ఆ తరువాత పనితీరుపై తనిఖీలు చేయాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ ఇన్స్పెక్టరేట్‌దే. కానీ వీరు మాత్రం ఎక్కడా కనిపించరు. రియాక్టర్లు అణుబాంబుల్లా పేలుతున్నా, ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నా, వారు మౌనం వహిస్తున్నారు. కార్మికుల ఆరోపణల ప్రకారం, "ఇన్స్పెక్టర్లు పరిశ్రమలకు వెళ్లేది అవగాహన కార్యక్రమాల కోసమే గానీ, భద్రతా తనిఖీల కోసమేమీ కాదు."ఈ విధంగా తనిఖీల్లో నిర్లక్ష్యం వహించడం వల్లే సిగాచి కంపెనీలో రియాక్టర్ పేలుడు జరిగింది. ఇది ఏకైక ఉదాహరణ కాదు %-% గత ఏడాదిన్నర కాలంలో సంగారెడ్డి పరిధిలో పదుల సంఖ్యలో రియాక్టర్లు పేలిన ఘటనలు సంభవించాయి. పరిశ్రమల పట్ల అగ్నిమాపక శాఖ అధికారుల తీరులోనూ తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుంది. అగ్నిప్రమాదాలకు సిద్ధంగా ఉండాల్సిన వారు తనిఖీలు చేయకపోవడం, అధునాతన సాంకేతికతను వినియోగించకపోవడం వల్లే విపత్తులు పెద్ద స్థాయిలో మారుతున్నాయి.ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు రాజకీయ నాయకులు వచ్చి పరిహారం ప్రకటించడం తప్ప, ముందస్తు చర్యలు కనిపించడం లేదు. ఈ అలసత్వమే అమాయకుల ప్రాణాల కోసం సమాధి వేస్తోంది.పర్యావరణ అనుమతులు, భద్రతా ప్రమాణాలు, ఫైర్ సేఫ్టీ లేని పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రంలోని పారిశ్రామిక వాడల్లో శతాధికంగా ఉన్నాయి. పాశమైలారం పారిశ్రామిక వాడలోనే దాదాపు 500కు పైగా కంపెనీల్లో సరైన ఫైర్ సేఫ్టీ లేదు. జీడిమెట్ల, కుకట్‌పల్లి, షాద్నగర్ .కొత్తూరు. జడ్చర్ల. మేడ్చల్, చందానగర్ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి.యజమానులు కేవలం లాభాల కోసమే కంపెనీలు నడుపుతున్నారు. కార్మికుల భద్రత, ఫైర్ ఫైటింగ్ వ్యవస్థలు, బ్రీతింగ్ ఎక్విప్‌మెంట్, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు అన్నీ కేవలం ఓ ఊహగాధగానే మిగిలిపోయాయి.ప్రతి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక అభివృద్ధిని హామీ ఇస్తుంది. కానీ ఈ అభివృద్ధి కార్మికుల రక్తంతో జరగకూడదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలమే అయినా.. ఇప్పటి వరకూ పరిశ్రమలపై తనిఖీలకు సంబంధించి ప్రత్యేక చర్యలు కనిపించలేదు.గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం తరువాతే కొన్ని అధికారులను సస్పెండ్ చేసినా.. అది సమస్య పరిష్కారానికి సరిపోదు. పారిశ్రామిక భద్రతను పునరాలోచించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ, రాజకీయ నేతల అండదండలతోనే చాలా పరిశ్రమలు తనిఖీలను డజను చొక్కాలతో తప్పించుకుంటున్నాయి. అఫీసర్లు వారిని భయ పెట్టలేరు. కార్మికుల బతుకుల విలువ కంటే కంపెనీలలాభాలు ముఖ్యమవుతున్నాయి.అవినీతితో కూడిన సర్టిఫికెట్లు, తప్పుడు రిపోర్టులు, లైసెన్సుల అనుమతులు ఇవన్నీ బలహీన వ్యవస్థను సూచిస్తున్నాయి. కార్మికుల సంఘాలు ఎంతగా గళం విప్పినా అధికార యంత్రాంగం తలదాచుకుంటూనే ఉంది.ఫ్యాక్టరీ తనిఖీలకు స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలిరాజకీయ, నెపోటిజం ప్రభావం లేకుండా పరిశ్రమలపై కఠిన తనిఖీలు జరగాలి.



**ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరి చేయాలి..**

ప్రతి కంపెనీ నెలకు ఒకసారి తమ సురక్షిత వ్యవస్థపై రిపోర్ట్ సమర్పించాలి.పరిశ్రమల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ప్రాణనష్టం జరిగితే యజమానులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తప్పనిసరి.ఫైర్ సేఫ్టీ లేకపోతే తక్షణ పరిశ్రమల మూసివేయించాలి. హజార్డస్ మేటీరియల్ వినియోగించే కంపెనీలకు స్టాండర్డ్ ఆడిట్ తప్పనిసరి.వీళ్లందరూ జీతాలు ప్రజల సొమ్ముతో తీసుకుంటున్నారు. కానీ అదే ప్రజలు కార్మికులుగా పనిచేస్తూ చావుకు గురవుతున్నారు. ఇది వ్యవస్థ మీదే కాక, మానవత్వంపై అవమానం. అధికారుల అలసత్వం, ఫైర్ ఇన్స్పెక్టర్ లాలూచీ, రాజకీయ అండదండల వల్ల సామాన్య కార్మికులు బలికావడం దేశానికి మచ్చతొగిన విషయమే.ఈ పరిస్థితులన్నింటికి మార్గం ప్రజల గళమే. కార్మికుల సంఘాలు, స్వతంత్ర సంఘాలు, మీడియా ఈ అంశంపై పోరాటం చేయాలి. ఒక పరిశ్రమలో ఒక ప్రాణం పోతే.. ఆ సమాజం చలించాలి. కానీ రోజుకో సంఘటనను మర్చిపోతూ, కొత్త వార్తలకే పరిమితమవుతున్నా ప్రజల విస్మృతి కలత కలిగించే అంశం. ప్రభుత్వం తన పాత్రను గుర్తించాలి. పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రాణాలతో ముడిపడి ఉండే కార్మికుల హక్కులను తుంచేయకూడదు. ప్రతి కంపెనీలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేయించాలి. పరిశ్రమలు లాభపడాలి. కానీ కార్మికుల ప్రాణాలు కాదు.

**పారిశ్రామిక ప్రమాదాలు..నిర్లక్ష్యం మరణాల బాట!**

రాష్ట్రంలో పరిశ్రమల పెరుగుదల దేశీ, విదేశీ పెట్టుబడులకు వేదికగా మారుతోంది. అయితే అదే స్థాయిలో పారిశ్రామిక ప్రమాదాలు కూడా పెరుగుతుండటం ఆందోళనకర విషయం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం గత ఐదేళ్లలో రాష్ట్రంలో 600కి పైగా పారిశ్రామిక ప్రమాదాలు సంభవించాయి. వీటివల్ల దాదాపు 1,120 మంది ప్రాణాలు కోల్పోయారు. అంటే సగటున ప్రతి రెండు రోజులకో ప్రమాదం జరుగుతోంది. ఇది పరిశ్రమలలోని నిర్లక్ష్యానికియిలోని గౌరవించని వ్యవస్థలకు నిదర్శనం.ప్రత్యేకంగా ఫార్మా యూనిట్లు తీవ్రంగా ప్రమాదాలకు గురవుతున్నాయి. గత పదేళ్లలో ఈ యూనిట్లలో 102 భారీ అగ్నిప్రమాదాలు సంభవించాయి. అగ్నిమాపక శాఖ లెక్కల ప్రకారం వీటివల్ల దాదాపు రూ.100 కోట్ల మేర ఆస్తినష్టం జరిగింది. అంతేకాదు, దాదాపు ప్రతి ఘటనలో ప్రాణ నష్టమూ సంభవించింది. ఆర్థిక నష్టాన్ని తిరిగి పొందగలిగినా, కోల్పోయిన ప్రాణాలను తిరిగి పొందలేము.పారిశ్రామిక ప్రమాదాలకు ప్రధానంగా కింది కారణాలు విశ్లేషించవచ్చు,నిర్వహణలో నిర్లక్ష్యం,పరిశ్రమల నిర్వహణ హాల్లో ముడి సరుకుల నిల్వ, ఉత్పత్తుల నిల్వ, రవాణా విషయంలో తగిన నియమ నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది.

భద్రతా చర్యల లోపం: భారీ యంత్రాల చుట్టూ రక్షణ చర్యల లోపం, పిట్స్ వద్ద జాగ్రత్తల లోపం, యంత్ర భాగాల్లో ఖీలు సరిగా లేకపోవడం కూడా ప్రమాదాల కారకాలు.పరిశుభ్రత, గాలి, వెలుతురు లోపం: పరిశ్రమల్లో సరైన గాలి ప్రసరణ, వెలుతురు, ఉష్ణోగ్రతలు లేకపోవడం కార్మికుల ఆరోగ్యానికి హానికరం కావడమే కాకుండా, ప్రమాద స్థితిని పెంచుతోంది.రసాయనాల నిర్వహణలో తక్కువ జాగ్రత్తలు, హానికర రసాయనాలను సురక్షితంగా నిల్వ చేయకపోవడం, పారవేయకపోవడం వల్ల అగ్నిప్రమాదాలు, వాయు లీకేజీలు సంభవిస్తున్నాయి.

నైపుణ్యం లేని కార్మికులు: తక్కువ వేతనాల ఆశతో యాజమాన్యాలు శిక్షణ లేని కార్మికులను నియమిస్తున్నారు. వారిలో రసాయనాలపై అవగాహన లేకపోవడం, భద్రతా ప్రమాణాలపై సమాచారం లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.పాత, కాలం చెల్లిన యంత్రాలు: అధునాతన సాంకేతికతకు మారకుండా, పాత యంత్రాలను కొనసాగించడం వల్ల అవి విఫలమై ప్రమాదాలకు దారితీస్తున్నాయి.ఈ పరిస్థితులకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం, పరిశ్రమలు కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి, ప్రతి పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులకు నెలవారీ భద్రతా శిక్షణ ఇవ్వాలి. పాత యంత్రాలను తొలగించి ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన పరికరాలను వినియోగించాలి. ప్రతి ఆరు నెలలకు పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై ఆడిట్ చేసి నివేదిక రూపొందించాలి.నిర్లక్ష్యంగా వ్యవహరించే యాజమాన్యాలపై జరిమానాలు విధించడంతో పాటు, ప్రాణనష్టం జరిగిన సంఘటనలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.పారిశ్రామిక అభివృద్ధి అవసరం. కానీ అది ప్రాణ నష్టాన్ని మూల్యంగా చెల్లించాల్సిన పరిస్థితి కాకూడదు. పరిశ్రమల భద్రతా ప్రమాణాల అమలుపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. కార్మికుల ప్రాణాలు సురక్షితంగా ఉంటేనే పరిశ్రమల అభివృద్ధి నిలకడగా ఉంటుంది. అభివృద్ధికి భద్రత మూలతత్వం కావాలి, వ్యర్థంగా ప్రాణాలు పోకుండా చూడటమే నిజమైన అభివృద్ధి,ప్రతిరోజూ దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లే శ్రమికులే పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. రక్షణ లేకుండా, నిబంధనలు పాటించకుండా, తగిన ఉపాధి భద్రత లేకుండా పనిచేస్తున్న వలస కార్మికులు విషాదకర ఘటనలకు బలవుతున్నారు. పరిశ్రమలలోని యజమానులు తగిన జాగ్రత్తలు పాటించకపోవడం, ప్రభుత్వ తనిఖీల విఫలం, విపత్తులకు ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవడం కారణంగా కార్మికుల ప్రాణాలు తీసే ఘటనలు వరుసగా జరుగుతున్నాయి.గతేడాది జూన్‌లో రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం సౌత్లస్ ఫ్యాక్టరీలో ఐదుగురు కార్మికులు మృత్యువాత పడిన సంఘటన మరవకముందే, తాజాగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో మరో దుర్ఘటన జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనలు కార్మికుల భద్రతపై రాజధాని పరిధిలోనే సందేహాలు తలెత్తేలా చేస్తున్నాయి. పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు, రసాయనల లీకేజీలు, యంత్రాల ఉత్కంఠభరిత పనితీరు వలన ప్రమాదాలు సహజంగా ఉన్నా... తగిన భద్రతా చర్యలు లేకపోవడమే కార్మికుల బలిపశువులుగా మారడానికి కారణం.అధికారుల నిర్లక్ష్యం, తనిఖీలు కేవలం కాగితాల్లో పరిమితం కావడం, పరిశ్రమ యజమానుల రాజకీయ అనుసంధానాలు వీటన్నింటి వలన కార్మికులకు న్యాయం దొరకడం లేదు. ప్రమాదాల తరువాత చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే తాత్కాలిక పరిహారంతో సమస్య పరిష్కారం కాదు. కార్మికుల ప్రాణ భద్రతకు సంబంధించి వ్యవస్థను మారాల్సిన అవసరం ఉంది.పరిశ్రమలకు లైసెన్సులు మంజూరు చేసే ముందు భద్రతా ప్రమాణాలపై సీరియస్‌గా పరిశీలన చేయాలి. అధికారులపై జవాబుదారీతనాన్ని విధించాలి. కార్మికులకూ భద్రతపై శిక్షణ ఇవ్వాలి. అత్యవసర సందర్భాల్లో ఎలా స్పందించాలో విద్యనివ్వాలి. కార్మిక సంఘాల భాగస్వామ్యంతో పరిశ్రమల్లో భద్రతా సమీక్షలు జరగాలి.భారతదేశం వృద్ధి చెందాలంటే పరిశ్రమల అభివృద్ధి అవసరం. కానీ, అభివృద్ధి శ్రామికుల శవాలపై నడవకూడదు. ప్రభుత్వం, పరిశ్రమ యజమానులు, కార్మిక సంఘాలు %-% అందరూ కలిసి భద్రతా సంస్కృతిని అమలు చేయాల్సిన అవసరం ఇప్పటికీ అత్యవసరమైంది.

**పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం..**

అనేక పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కేవలం కాగితంపైనే ఉండిపోతున్నాయన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. రికార్డుల తనిఖీల కోసం మాత్రమే పరిశ్రమల వద్దకు వెళ్లే అధికారి వ్యవస్థ, భద్రత విషయంలో ప్రాథమిక కర్తవ్యాలను విస్మరించుతోందని నిపుణులు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారుల దృష్టిసారింపు లోపించడం, అనేక ప్రమాదాలకు నాంది పలికే పరిస్థితిని కల్పిస్తోంది.ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా కొన్ని ప్రమాదకర పరిశ్రమలలో రియాక్టర్లు, బాయిలర్ల నిర్వహణ సరిగా లేకపోవడాన్ని పేర్కొనవచ్చు. బాయిలర్ల ప్రక్షాళన, మెయింటెనెన్స్ వంటివి నిర్దిష్ట కాల వ్యవధుల్లో తప్పనిసరిగా చేయాల్సి ఉంటేనూ, వాటిని మినహాయిస్తూ కొందరు యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం పెద్దగా స్పందించకపోవడం మరింత ఆందోళన కలిగించే అంశం.కేవలం ప్రమాణాల పత్రాలు చూపిస్తూ భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నట్టు తెలిపే ఈ 'ఫార్మాలిటీ' వ్యవస్థ దురదృష్టకరం. అసలు లోపాలు గుర్తించి, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులకే సరైన శిక్షణ లేకపోవడం కూడా ఒక కారణం. ఉన్నతాధికారులు తరచుగా ఫీల్డ్ తనిఖీలు చేయడం మానేయడం వల్ల, నిమ్నస్థాయి అధికారులు కూడా నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారు.ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం తన బాధ్యతను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. తగిన నియంత్రణలు లేకపోతే భవిష్యత్తులో అనేక పరిశ్రమల వద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. గ్యాస్ లీక్‌లు, పేలుళ్లు, అగ్నిప్రమాదాలు వంటి ఘటనలు గతంలో సంభవించాయి. వాటినుంచి బుద్ధి తీసుకోకపోతే పునరావృతమయ్యే ప్రమాదం ఉంది.అదనంగా, యాజమాన్యాలు కూడా లాభాల మీద మాత్రమే దృష్టి పెట్టకుండా కార్మికుల భద్రతపై సరైన పెట్టుబడులు పెట్టాలి. బాయిలర్, రియాక్టర్ వంటి హై రిస్క్ యంత్రాల నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి. ఎప్పటికప్పుడు ఎమర్జెన్సీ డ్రిల్‌లు నిర్వహించి, సిబ్బందికి అవగాహన కల్పించాలి.మొత్తానికి పరిశ్రమల భద్రత పట్ల అధికారుల దౌర్జన్యం, యాజమాన్యాల నిర్లక్ష్యం కలిసి సామాన్య కార్మికుడి ప్రాణాన్ని హరించే ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తున్నాయి. దీనిని సవాల్‌గా స్వీకరించి, పారదర్శక వ్యవస్థతో పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాల జోక్యం, ప్రజాసంఘాల నిఘా, మీడియా కంటెంపోరరీ రిపోర్టింగ్ ఇవన్నీ కలిసి పరిశ్రమల భద్రతా సంస్కృతిని తీర్చిదిద్దేలా ఉండాలి.

**ఇండస్ట్రియల్ పేలుళ్లు - నిర్లక్ష్యానికి పర్యవసానాలు..**

తెలంగాణలోని మెట్ల పారిశ్రామికవాడ ఫేజ్4లోని అరోరా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 2024 నవంబర్ 20న జరిగిన రియాక్టర్ పేలుడు ఘటన రాష్ట్ర పారిశ్రామిక భద్రతపై మళ్లీ ప్రశ్నలు వేస్తోంది. ఈ ప్రమాదంలో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఇదంతా పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై నిర్లక్ష్యం వల్లనే జరుగుతోంది అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ఘోర ఘటనలు కొత్తవి కావు. 2019 జూలై 2న పారిశ్రామికవాడలోని జీవీకే బయోకెమికల్స్‌లో కూడా రియాక్టర్ పేలి ఒకరు చనిపోగా, నలుగురు గాయపడ్డారు. 2020 ఫిబ్రవరి 26న గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్‌లో అదే విధంగా రియాక్టర్ పేలడంతో మరొకరి మృతి, ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. ఇదే పరిశ్రమల్లో పూర్వంలోనూ ఇలాంటి ఘటనలు జరగడం గమనార్హం. దీనివల్ల ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకుని పరిశ్రమల భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం మరోసారి స్పష్టమవుతోంది.ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం %-% పరిశ్రమల్లో నిరంతర భద్రతా తనిఖీలు లేకపోవడమే. డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అనే వ్యవస్థ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించడాన్ని పర్యవేక్షించాల్సి ఉంది. కానీ వారు తరచుగా నామమాత్ర తనిఖీలు మాత్రమే చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత నోటీసులు జారీ చేయడం, హుందాగా ఒక నివేదిక తయారు చేయడం %-% అక్కడితో వ్యవహారం ముగుస్తోంది. ఇదంతా పరిశ్రమల యజమానులకు మక్కువగా మారింది.ఫ్యాక్టరీలలో ఫైర్ ఆడిట్స్, భద్రతా ప్రమాణాల అమలు, టెక్నికల్ నవీకరణలు వంటి అంశాలు ఏటా చేయాల్సి ఉంటుంది. కానీ అవన్నీ కేవలం మెమోలో మాత్రమే ఉండి, అమలులో లేవు. ఫైర్ ఆడిట్లు కూడా మొక్కుబడిగా నిర్వహించబడుతున్నాయి. ఈ పరిస్థితుల వల్లే చిన్న లోపాలు పెద్ద ప్రమాదాలకు దారితీస్తున్నాయి. అనుభవజ్ఞులైన శ్రామికులు లేకపోవడం, కొత్త ఉద్యోగులకు తగిన శిక్షణ కల్పించకపోవడం కూడా ప్రధాన కారణాల్లో ఒకటి.కార్మికుల డిమాండ్‌లు కూడా సమంజసమైనవే. ప్రతి పరిశ్రమలో అత్యవసర వైద్య సదుపాయాలు, అగ్ని మాపక పరికరాలు అందుబాటులో ఉండాలి. ప్రమాదాల సమయంలో స్పందన వేగంగా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. పర్యావరణ ప్రమాణాలను గౌరవిస్తూ శుభ్రమైన వాతావరణం కల్పించాలి. ఇవన్నీ ఒక కంపెనీకి బేసిక్ రూల్స్ కావాలి. కానీ మన పరిశ్రమల్లో ఇవి గాలికొద్దీ నడుస్తున్నాయి.ప్రస్తుతం జరుగుతున్న ఘటనలు పరిశ్రమలపై భద్రతా నియంత్రణ వ్యవస్థ పూర్తిగా విఫలమైందనే సంకేతాలను ఇస్తున్నాయి. రియాక్టర్ పేలుళ్ల నుంచి కార్మికులను రక్షించడానికి ప్రభుత్వం, పరిశ్రమ యాజమాన్యాలు, పరిశ్రమల పరిశీలనా సంస్థలు సమన్వయంగా పనిచేయాలి. ఫ్యాక్టరీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, బాధ్యతను వదులుకునే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి.ఇది కేవలం పారిశ్రామిక భద్రతకు సంబంధించిన సమస్య కాదు. ఇది కార్మికుల ప్రాణాలకు సంబంధించి అత్యంత అత్యవసర అంశం. ఒకరే అయినా ప్రాణాలు కోల్పోతే, అది మానవత్వానికి దెబ్బ. ప్రతి ప్రమాదం తర్వాత విచారణ కమిటీలు, నివేదికలు రావచ్చు కానీ, నిద్రలేచేది ఎప్పుడో కాదని చెప్పాల్సి ఒదే. భవిష్యత్‌లో మరిన్ని ప్రాణాలు నష్టమవకుండా ఉండాలంటే %-% పరిశ్రమల భద్రతపై సమగ్ర కార్యాచరణ అవసరం ఎంతైనా ఉంది.



మన్నారం నాగరాజు
రాష్ట్ర అధ్యక్షులు,
తెలంగాణ లోక్ సత్తా పార్టీ
95508 44433



# పతాక స్థాయికి భాషా రాజకీయం

ఎవరి అమ్మ భాషను వారు ఇష్టపడతారు, ప్రేమిస్తారు, అభిమానిస్తారు. కొందరు అతిగా ప్రేమిస్తారు. తమది అని అనుకునే వాటి పట్ల ఇలాంటి ఉద్వేగాలు మనిషికి సహజమే. కొందరిలో మాత్రం అది అతిగా, దురభిమానంగా పరిణమిస్తుంది.అది ఎంతగా అంటే..తమది కాని ఇతర,పరాయి భాషలను తీవ్ర స్థాయిలో ద్వేషించే పతాక స్థాయికి చేరుకుంటుంది. ఆ పరాయి భాషను, ఆ భాష మాట్లాడే జాతిని, వారి కట్టు-బొట్టును,ఆచారవ్యవహారాలను,సంప్రదాయాలను, జీవన శైలిని, సంస్కృతిని తీవ్రస్థాయిలో ద్వేషి చే స్థాయికి చేరుకుంటుంది. ఈ దేశం ఇప్పుడు సరిగ్గా ఆ స్థితిలోకి చేరుకుంది. ఇది వారికి పుట్టిన బుద్ధి కాదు. ఇలాంటి ద్వేషభావం కలగడానికి కారణాలు వేరు. అవి రాజకీయ కారణాలు. దీని వెనక పెద్ద రాజకీయమే ఉన్నది. ఆ రాజకీయానికి ఒక సుదీర్ఘ రహస్య ఎజెండా ఉన్నది. ఈ ద్వేషం నూరిపోస్తున్న రాజకీయ శక్తుల ఎజెండాను అర్థం చేసుకోలేని అమాయకులు చాలా సులువుగా ఈ ఉచ్చు/వలలో చిక్కుకొని పోతున్నారు, పోయారు. నిత్యం ఆ ఎజెండాను సీరియస్ గా అమలు చేసే పనిలో దేశంలోని కోట్లాది అమాయక చక్రవర్తులు నిమగ్నమైపోయారు. నిన్నటి వరకు వారి ఎజెండా ఉర్దూ భాష. ఇప్పుడు వారి ఎజెండాలో ఇంగ్లీష్ కూడా వచ్చి చేరినట్లుగా అనిపిస్తున్నది. మొగలులు, బ్రిటీష్ వాళ్ల ఈ దేశాన్ని దురాక్రమించి, చాలా కాలం పరిపాలించి దేశ సంపదను దోచుకున్న కారణంగా ముస్లింలు, బ్రిటిష్ వారి భాషలు ఉర్దూ, ఇంగ్లీష్ భాషలను ద్వేషించాలనే దానికి స్థూలంగా వెలుపలికి చెబుతున్న, కనపడుతున్న కారణం.ఈ కారణాన్ని అమాయకంగా నమ్ముతున్న వర్గం ఉర్దూపై, ఆ భాష మాట్లాడే ముస్లింలపై నిత్యం ద్వేషం చిమ్ముతూ, తాము విశ్వసించి, అనుసరించే రాజకీయ పార్టీ గుప్పిట్లో పావులుగా మారిపోయిన దుస్థితి ఇప్పుడు దేశ వ్యాప్తంగా విస్తరించిపోయింది. ఇది ఇప్పుడు ఈ దేశానికి పట్టిన ఒక జబ్బు లాంటిది. ఇది ఇప్పుడు ఒక మహమ్మారి స్థాయికి వెళ్లింది. ఈ జబ్బు అంటుకున్న వారి సంఖ్య ఇప్పుడు కోట్లలోకి చేరుకుంది. అది ముసుగు అని, కేవలం రాజకీయం మాత్రమే అని, ఇప్పటి పాలక వర్గ ఎజెండాలో తాము పావులుగా మారిపోయామని ఈ అమాయక భృత్య గణానికి తెలియదు. ఎప్పటికైనా తెలుసుకునే మానసిక పరిణతి సదరు భృత్యులకు కలుగుతుందన్న అవకాశం కూడా కనిపించడం లేదు. అది భృత్యుగణం బలహీనత, ఇప్పటి పాలక పార్టీ బలం. ఆ రాజకీయ ఆధిపత్య క్రీడ ఇప్పుడు దేశంలో కొనసాగుతున్నది. మొగలులు, బ్రిటిష్ వాళ్లు ఈ దేశ వనరులు సంపదను దోచుకున్న సంగతి నిజమే. వారి చేసిన దోపిడీ అన్యాయమైనదే.దాని వల్ల దేశం చాలా నష్టపోయింది కూడా. వాళ్లు చేసిన దోపిడిని ఎవరూ సమర్థించరు. అయితే ఆ కారణంగా ఆ రెండు భాషలను ద్వేషించడం ఎలా సబబు అనేదే ఇక్కడ ప్రశ్న, చర్చ. అప్పుడెప్పుడో దోపిడీ చేసిన వారికి, ఇప్పుడు ఆ భాషలను,ఆ భాషలు మాట్లాడే వారికి ముడిపెట్టి ద్వేషించడం ఏమిటి?ఈ ద్వేష రాజకీయ దుష్ఫలితాలు భారత సమాజంలో ఇప్పటికే మొదలయ్యాయి.దేశంలోని అనేక చోట్ల ఆ భాష మాట్లాడే వారిని లక్ష్యం చేసుకొని అనేక దాడులు కూడా జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. దాడులను అడ్డుకొని,వాటిని నివారించవలసిన వ్యవస్థ చేష్టలుడిగి చోద్యం చూస్తున్న ఉదంతాలు అనేకం ఇటీవల సంభవించాయి. ఇవి ఇంకా పెరగవచ్చు. మరింతగా ముదిరి పోవచ్చును కూడా. చివరికి ఇది అంతర్యుద్ధం స్థాయికి కూడా వెళ్లే ప్రమాద సూచనలు కూడా కనిపిస్తున్నాయి. గందె గోవర్ధన్



# ఉదయ సముద్రం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు



**విశ్వంభర, చిట్యాల:** బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం వల్ల చౌడంపల్లి గ్రామానికి శూన్యం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెర్కుపల్లి శాంతి కుమార్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. చౌడంపల్లి గ్రామానికి చెందిన 90% రైతుల భూములు కోల్పోయినా ఉదయ సముద్రం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు. స్వంత ప్రక్క గ్రామామైనా బ్రహ్మ వెల్లంల చెందిన రాష్ట్ర రోడ్ల భవనాల , సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి చోరవ తిసుకుని రైతులకు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చదువుతో పాటు ఆటపాటలు ఎంతో ముఖ్యం: భాష్యం సీఈవో చైతన్య



**విశ్వంభర, ఎల్బీనగర్ :** విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు ఎంతో ముఖ్యమని భాష్యం పాఠశాలల సీఈవో చైతన్య అన్నారు. బుధవారము ఆర్కే పురం భాష్యం పాఠశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఆర్కే పురం లోని పద్మావతి శ్రీనివాస కళ్యాణ మండపంలో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఈవో చైతన్య, జె డి ఓ అంకమ్మరావు, ప్రిన్సిపాల్ అప్పారావు లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో చైతన్య మాట్లాడుతూ భాష్యం పాఠశాలలో చేరాలనే మీ నిర్ణయం చాలా గొప్పదని అన్నారు. ఈ సంవత్సరం కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు ,అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పాఠశాలకు ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువు, క్రమశిక్షణ తోనే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేలా దోహదపడుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు, బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లెల్ల గూడ లో బోనాల పండుగ

**విశ్వంభర, మీర్పేట్:** ఆషాడ మాసం బోనాలు సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గము స్థాయి బోనాల పండుగ కార్యక్రమం మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడును.ఈ బోనాల కార్యక్రమం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కట్ట మైసమ్మ వరకు సాయంత్రం 5 గంటలకు నిర్వహించ బడుతుంది అని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి తెలిపారు.

# బీమ్ ఆర్మీ ఫార్మేషన్ డే పోస్టర్ ఆవిష్కరణ



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఈనెల 21వ తేదీన బీమ్ ఆర్మీ ఫార్మేషన్ డే పురస్కరించుకొని బీమ్ ఆర్మీ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ నక్క శరత్ కుమార్ ( చరణ్) ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నక్క శరత్ కుమార్ మాట్లాడుతూ గడపగడపకు విద్య అనే నినాదంతో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ అధిక ఫీజులను నియంత్రించాలని , అనుమతి లేని పాఠశాలను కళాశాలలో వెంటనే మూసివేయాలని అన్నారు. ఈనెల 21న జరిగే ఫార్మేషన్ డే వేడుకల్లో విద్యా విధానంపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్న మౌలిక సదుపాయాలు కల్పించలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్, హరీష్, పాషా, చారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు నిధి



**విశ్వంభర,సిద్దిపేట:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు నిధి లాంటిదని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో 80మంది లబ్ధిదారులకు బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పూజల మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్నట్టు చెప్పారు. అర్హులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, నాయకులు కలీముద్దీన్, బొమ్మల యాదగిరి, కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, ఆలకుంట మహేందర్, మార్క సతీశ్, దాస అంజన్న, పూజల గోపిక్రిష్ణ, వాహిద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాహబ్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ఇండ్లతో పేదల కండ్లల్లో ఆనందం



**విశ్వంభర, సిద్దిపేట:** ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పేదల కండ్లల్లో ఆనందం కనిపిస్తుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. అర్బన్ మండలంలోని పొన్నాల గ్రామంలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారుల పక్కా ఇండ్ల నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజల మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని, లబ్ధిదారులు నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టి, బిల్లులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భిక్షపతి, సత్యనారాయణ, సీనియర్ నాయకులు మార్క్ సతీష్ గౌడ్, దాస అంజన్న, పూజల గోపిక్రిష్ణ, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**విశ్వంభర, పరిగి:** పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళ సంఘాలకు ఒక కోటి 19 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం లో మహిళలు శక్తివంతులు కావాలని ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ రకాల పథకాలను మహిళల పేరిట ప్రోత్సహిస్తున్నారని తెలిపారు..మహిళలను కోటీశ్వరులను చేయడానికి గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా వ్యాపారాల్లో ప్రోత్సహించడానికి వడ్డీ లేని రుణాలను ఇస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలను మహారాణులను చేస్తున్నామని తెలిపారు.మహిళ సమఖ్య ద్వారా మహిళల పేరిట పెట్రోల్ పంప్‌లను ఇస్తున్నామని తెలిపారు. పౌష్టిక ఆహారాన్ని ఇందిరమ్మ క్యాంటీన్ లో అమ్మడమే కాకుండా ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు.మహిళ ప్రోత్సాహంతోనే భవిష్యతు ఉంటుందని తెలిపారు.మహిళ సమాఖ్య ద్వారా ఎన్నో కార్యక్రమాలనుతీసుకుంటున్నామని తెలిపారు.11 కోట్ల 11 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు.ప్రతి కులం వారికి కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన పదేండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.పరిగి నియోజకవర్గానికి 5143 రేషన్ కార్డులు రావడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇస్తున్నామని అన్నారు.ప్రతి పేదవాడికి రేషన్ లో సన్నబియం ఇస్తున్నామని,3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని,మరో 3500 ఇండ్లు ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృధి జరుగుతుందని,రోడ్లను అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో నియోజకవర్గం లో ప్రధాన రోడ్లను అభివృధి చేస్తున్నామని.. అంతర్గత రోడ్లను కూడా అభివృధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరీం, ఎమ్మార్వో వెంకటేశ్వరి, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, డిసిసి ఉపాధ్యక్షులు లాలూ కృష్ణ, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, వైస్ చైర్మన్ అయూబ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, సురేందర్, నారాయణ,జితేందర్ రెడ్డి, అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, గోపాల్, కుదుముల వెంకటేష్ చిన్న నర్సింలు, ఆంజనేయులు,తౌరియా నాయక్, సర్వర్, ,భాస్కర్ రెడ్డి,నస్కల్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం: కమిషనర్ హన్మంతరెడ్డి

**విశ్వంభర, సూర్యాపేట:** వార్డు అభివృద్ధికి ప్రజల సహకారం అత్యవసరమని,వారి సూచనలు, అవసరాల మేరకు మున్సిపాలిటీ అభివృద్ధి చర్యలు చేపడుతుందని కమిషనర్ హన్మంతరెడ్డి తెలిపారు.100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక 39వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.వార్డు అభివృద్ధి కోసం చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల పనులు, వీధిదీవలు, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై ప్రజలతో ఆయన చర్చించారు.వర్షాకాలం నేపథ్యంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.దోమల నివారణ, తాగునీటి భద్రత, శిథిల భవనాల ఖాళీ పరచడం వంటి అంశాల్లో ప్రజలు ముందుండి సహకరించాలని తెలిపారు.ప్రతి వార్డు అభివృద్ధే పట్టణ పురోగతికి బలమవు తుందన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయా లని, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవడమే మున్సిపాలిటి లక్ష్యమని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ సత్యరావు, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య ,గౌసుద్దీన్,టి.యం.సి స్వేతా ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,వార్డు అధికారి మహేశ్వరి,కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు గడ్డం వెంకన్న,మాజీ మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,మాజీ కౌన్సిలర్ గాజుల రామ్బాయమ్మ ,మున్సిపల్ అధికారులు, వార్డు వాసులు పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధంగా చదువుతేనె గమ్యాన్ని చేరుకోవచ్చు

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి**



**విశ్వంభర, హస్తినాపురం:** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుతేనె గమ్యాన్ని చేరుకోవచ్చు అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఓ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల (నల్లకుంట ఎకర్మనగాట్ ఎ హస్తినాపురం) "రోర్" సాంస్కృతిక కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం పొందడమే కాకుండా విజయం పట్ల ఆసక్తిని పెంపొందించుకొని పోటీ తత్వాన్ని అలవర్చుకోవచ్చని అని అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. కష్టపడి నిర్వహింపబడే టువంటి వివిధ రకాల పరీక్షలలో ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు పయనించాలని కోరారు. భారతదేశం కళలకు నిలయమని , మన దేశంలోని సంస్కృతి సాంప్రదాయాలు ఇతర దేశాలకు ఎంతగానో మార్గదర్శకమని కొనియాడారు. ప్రతి విద్యార్థి సంస్కృతిని పరిరక్షించి భారత దేశ అభివృద్ధికి చేయూతనిచ్చి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు.ఇటీవల కాలంలో చాలా మంది విద్యార్థులు అద్భుతమైన ప్రణాళికలతో అత్యుత్తమ మార్కులను సాధించి ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లను సాధిస్తున్నారని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన పలు నృత్యాలు, ప్రదర్శించిన నాటికలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం

**విశ్వంభర కొత్తచెరువు :** జగన్ పాలనలో పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి ఆగింది.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి ఎన్నో పరిశ్రమలు వెళ్ళిపోయాయి ... మళ్ళీ ఇప్పుడిప్పుడే పరిశ్రమలు ఏపీ వైపు దృష్టి సాధించాయి.ఏపీని స్వర్ణాంధ్ర వైపు సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు కొత్త చెరువు మండలం బైరాపురం పంచాయతీలో ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడిపేద విద్యార్థుల చదువు మధ్యలో ఆగకూడదనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థి తల్లి ఖాతాలో రూ .15 వేలు జమ చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు.పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వాటి అమలు తీరును తెలుసుకునేందుకే స్థానిక ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు రావడం జరిగిందని తెలిపారు. అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులు ఉంటే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇవే కాకుండా స్థానికంగా ప్రజలకు త్రాగునీరు ,విద్యుత్ ,సిసి రోడ్లు,రైతులకు రెవిన్యూ సమస్యలు , ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు.



# విద్యార్థుల సమయానుగుణంగా గ్రామాలకు బస్సులు నడపాలి

**ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...**



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు కళాశాల, పాఠశాల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడిపి విద్యార్థుల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయకుమార్ ఆర్టిసి అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ రామన్నపేట మండలంలో అమ్మనబోలు, వేములకొండ, కక్కిరేణి,చౌటుప్పల్ ప్రధాన రూట్లో బస్సులు సకాలంలో నడవకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,దీని మూలంగా చదువును మానేయాల్సి వస్తుందని ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ రోజుకు సుమారుగా 100 రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని, అనేకసార్లు విన్నవించిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. వెంటనే బస్సులు పునరుద్ధరించి విద్యార్థుల సమయానగుణంగా బస్సులు నడపాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నార్కెట్పల్లి డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని సందీప్, బూడిద ఆదిత్య,భూక్య సంతోష్, యాదాసు కళ్యాణి,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత మనపై ఉంది



**విశ్వంభర,రామగిరి:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో, రామగిరి, చెన్నెకొత్తపల్లి ,మండలాల నాయకులతో పరిటాల శ్రీరామ్ సమావేశం నిర్వహించారు.రామగిరి పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో రెండు మండలాల బూత్ కన్వీనర్లు ,కే ఎస్ ఎస్ ఇన్చార్జీలు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. రెండు మండలాల్లో సుపరిపాలిన ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. కొన్నిచోట్ల 90 శాతం పైగా పూర్తి చేయడాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ,ఇందులో నిర్లక్ష్యం ఉంటే పార్టీ చర్యలు తీసుకోక తప్పదు అన్నారు. మరికొందరు ఈ కార్యక్రమానికి వచ్చావా వెళ్ళామా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు .ప్రభుత్వ పథకాలు ఎవరికి అందాయో ఎవరికి అందలేదు తెలుసుకోవాలన్నారు ప్రజల సమస్య తీర్చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు సూచించారు.

# ఉద్యోగ నియమాకాలు చేపట్టకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం



విశ్వంభర, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేసి నియామకాలను చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనకు జరిగిన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియమకాలే ప్రధాన డిమాండ్లు, ఇందులో నీళ్ళు, నిధుల గురించి పక్కన పెడితే గత బీఆర్ఎస్ సర్కార్ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడం పట్ల నిర్లక్ష్యం వహించింది. ఉద్యోగాలివ్వకుండా, ఇచ్చిన నోటిఫికేషన్లు కూడా పేపర్లీకులు, పరీక్షల వాయిదాలు, కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండటంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందో ళన తలెత్తింది. దీంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా నిరుద్యోగుల తరపున అప్పటి పీసీసీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు పాదయాత్రలు చేశారు. వారి అధినాయకుడు రాహుల్ గాంధీ సైతం హైద్రాబాద్ లో నిరుద్యోగులతో ములాఖత్ అయ్యారు. ఉద్యోగాల కల్పనకై యూత్ డిక్లేరేషన్ ప్రవేశపెట్టి ఉద్యోగాలిస్తామని చెప్పడంతో తెలంగాణలోని యాభై లక్షల మంది నిరుద్యోగుల ఓట్లతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు యువతకు అనేకహమీ లిచ్చింది .బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా ఉద్యోగాలను భర్తీచేయలేదని, తాము అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పింది. గత ప్రభుత్వం టీఎస్పీఎస్సీని సొంత సంస్థగా మార్చుకుందని, తాము దేశంలో యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని తీర్చిదిద్దుతామని తెలిపింది. అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంగా చూస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వక పోగా గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ల ద్వారా55424ఉద్యోగాలను మాత్రం భర్తీ చేసింది. అయితే మిగతా లక్షా యాభై వేల ఉద్యోగాలు సంగతి ప్రస్తావించింది లేదు. అంతే కాకుండా విద్యా ఉపాధి అవకాశాలకు యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పింది. ప్రభుత్వ రాయితీలు పొందుతున్న ప్రయివేటు కంపెనీల్లోనూ తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాలిస్తామని పేర్కొంది. సెంట్రలైజ్డ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా ఏడు జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ లను నెలకొల్పి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీన్చింది. వీటిల్లో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు. ఇవే కాదు, అన్ని స్థాయిల్లో ఉద్యోగాలు పొందలేని యువతకు ఆర్థిక సహకారానికి రూ. వెయ్యి కోట్లతో రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటుచేసి స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తామని చెప్పింది. కానీ ఏడాది గడిచినా ఆ ఊసే ఎత్తడం లేదు.తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వనరులకు కొదవేమిలేదు. వాటిని ఉపయోగించుకుని పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు, సింగరేణి, కెటిపిఎస్, గ్రానైట్, ఫ్రూట్స్, లెదర్, పాడి, బయ్యారం ఉక్కు లాంటి స్థానిక పరిశ్రమలను జిల్లా స్థాయిల్లో ఏర్పాటు చేయవచ్చు. కానీ, కాంగ్రెస్ సర్కార్ ఆపని చేయడం లేదు. గత సర్కారాలాగే నిరుద్యోగులకు సంబంధించిన కొన్ని అంశాల్లో మొండిగా వ్యవహరిస్తున్నది. అసలు బిస్వాల్ కమిటీ చెప్పిన ఖాళీ పోస్టుల భర్తీపైన ఫోకస్ చేయకుండా దేశంలో ఒకే ఏడాదిలో 53వేల ఉద్యోగాలిచ్చిన ఘనత తమదేనని ప్రచారం చేసుకుంటోంది .రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో, ఏ నెలలో ఎన్ని ఉద్యోగ నియామకాలు చేపడతామో జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తామని నమ్మబలికింది. కానీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల తర్వాత ఇదే జాబ్ క్యాలెండర్ అంటూ ప్రణాళిక లేకుండా, తూతూ మంత్రంగా ఉద్యోగాల భర్తీకి చర్యలంటూ ఓ క్యాలెండర్ను ప్రకటించింది. ఇందులో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయో, ఎంత కాలానికి ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారో కనీస ప్రస్తావన లేదు. ప్రకటించిన వాటికి కూడా ఇప్పటివరకు షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది. దీంతో జాబ్ క్యాలెండర్ ప్రక్రియనే ఓ ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాదు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామని ప్రకటించింది. కానీ బడ్జెట్లో దీనికి సంబంధించి నిధులు కేటాయించలేదు. అంటే ఇది అమలుకు నోచుకునేపరిస్థితి లేనట్టే కనిపిస్తోంది.ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులును మోసం చేస్తుంది.తుంగతుర్తి లో జరిగిన సభలో ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల్లో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించడం మరొకసారి నిరుద్యోగ యువతను మోసం చేయడమే. అన్ని ప్రభుత్వ శాఖల ఖాళీ పోస్టుల వివరాలు ఉండగా మళ్లీ కమిటీలను వేస్తూ కాలయాపన చేస్తుంది. ప్రకటనలకు పరిమితంగా కాకుండా నిరుద్యోగ యువతకురాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లు వేయాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలలోపే ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ వేయాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్,పిడిఎస్యు జాతీయ నాయకులు మహేష్ రాష్ట్ర నాయకులు నాగరాజు సాంబ, శ్రీనివాస్,డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జావీద్, పివైఎల్ రాష్ట్ర నాయకులు కొల్లూరు భీమేష్, పిడిఎస్యు జార్జి రెడ్డి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగేశ్వరరావు సుమంత్, నిరుద్యోగ జేఏసీ నాయకులు జనార్ధన్ మోతిలాల్,కాశి, సలీం,కిరణ్, పూజ, రమేష్,రాజయ్య, అనిల్, సురేందర్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీవో.282 రద్దు చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

### ప్రభుత్వానికి బిఆర్టియు హెచ్చరిక




విశ్వంభర, హైదరాబాద్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కార్మికులు 8 గంటల కు బదులు 10 గంటలు పని చేయాలనీ ఆదేశిస్తూ జీవో 282 విడుదల చేయడం జరిగింది.బుధవారం జీవో 282 వ్యతిరేకిస్తూ బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, నాయకులు నారాయణ, మారయ్య గార్ల నాయకత్వంలో రాష్ట్ర హైదరాబాద్ చిక్కడపలి లోని తెలంగాణ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు మంచి చేయకపోగా ఉన్న ప్రయోజనాలు, సాధించుకున్న హక్కులను కాలరాస్తోందన్నారు.1930 నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్నీ ఈ యొక్కా G.o ద్వారా వారు సాదించుకున్న హక్కులు కాలరాయడమే అన్నారు.నేడు దుకాణాలు, స్థాపన వాణిజ్య సంస్థల్లో ప్రారంభించి ఫ్యాక్టరీలు ,అన్ని సంస్థల్లో కూడా తీసుకొచ్చే ప్రమాదం ఉంది.అందుకే కార్మిక వర్గం ఈ నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తూ ఉద్యమించాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కార్మికులు ఉద్యోగులు ఎదురుకొంటున్న పెండింగ్లో ఉన్న పిఆర్సి,DA లు ఇవ్వకుండా హింసిస్తుంధన్నారు.కనీస వేతనాలు పెంచకుండా కాల యాపన చేస్తోందన్నారు.కానీ అత్యుత్సాహం తో ఈ నిర్ణయం తీసుకోవడం ధారునమన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ మాట్లాడతూ రాష్ట్ర %శ్రీ%లోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వైతిరేక నిర్ణయాలు చేస్తుండన్నారు.18 నెల లు కార్మిక శాఖకు మంత్రి లేదన్నారు.మంత్రి భాధ్యతలు తీసుకున్న వెంటనే ఈ నిర్ణయం చెయ్యడం చూస్తుంటే ప్రభుత్వ విధానం కేంద్ర ప్రభుత్వ విధానా లు తూ చ తప్పకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.రాష్ట్ర GS వేముల మారయ్య మాట్లాడుతు కార్మిక హక్కుల కోసం బి ఆర్ టి యు ముందుండి పోరాటం చేస్తుందన్నాడు. .ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివ శంకర్, రాములు యాదవ్, ఎల్లమయ్య, చెన్నయ్య , రమేష్,లక్ష్మారెడ్డి,రవికుమార్,సాంబశివుడు,మాదవరావు,శంకర్ రెడ్డి, రవిసింగ్, చారి, కిరణ్ మహేందర్, అజీజ్, మధు, రాందాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటను ప్రానుకోట మార్చుదాం..

### ఎమ్మెల్యే డా మురళీనాయక్



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ నియోజకవర్గంను ప్రానుకోట తీర్చిదిద్దేందుకు ప్రజలు,అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కోరారు. ప్రభుత్వ లక్ష్యం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కృషి చేయాలన్నారు. ఈదులపూసపల్లి చెరువును ఈకో టూరిజం తో అభివృద్ధి చేస్తూ,వాకింగ్ ట్రాక్ ,రోప్ వే లను ఏర్పాటు చేస్తూ, లేక్ వ్యూ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.తెలంగాణ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మహబూబా బాద్ మండలం జామండ్లపల్లిలో వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ..ప్రకృతిని పరిరక్షణ కోసం రేవంత్ సర్కార్ వనమహోత్సవం కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందన్నారు.జిల్లా లో వివిధ శాఖల ఆధ్వర్యంలో సుమారు 50 లక్షల మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. వనమహో త్సవం 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చిన గౌరవ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని,ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు, ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారునందన వనం అర్బన్ పార్క్, జమాండ్లపల్లి గ్రామంలో వాచ్ టవర్ ను ప్రారంభించారు.సుమారు 2 కోట్ల ,20 లక్షల తో ఈ అభివృద్ధి పనుల చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ , సూపరిండెంట్ ఆఫ్ పోలీస్,శ్రీ విశాల్ బత్తుల గారు ఐఎఫ్ఎస్సి, జిల్లా అటవీ శాఖ అధికారి,శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో ఐఏఎస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),శ్రీ అరిపిన్ని వెంకటేశ్వర్లు ఎస్ ఎఫ్ ఎస్, అటవీ మండల అధికారి, శ్రీ వంగూరు చంద్రశేఖర్ రావు ఎస్ ఎఫ్ ఎస్, అటవీ మండల అధికారి,శ్రీమతి కె. జ్యోత్స్నా దేవి అటవీ క్షేత్రాధికారి, శ్రీ పి. సురేష్ ఉప-అటవీ క్షేత్రాధికారి,శ్రీ వి. చంద్రయ్య వన రక్షకుడు జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలలో ప్రతిరోజు సైకాలజీ తరగతులు నిర్వహించాలి



విశ్వంభర, మిర్యాలగూడ:విద్యార్థులు ప్రస్తుత తరుణంలో మానసిక ఒత్తిడికి గురవుతున్నారు దీన్ని అధిగమించడానికి ప్రభుత్వ వసతి గృహాలలో మరియు గురుకులాలలో చదివే విద్యార్థులకు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే సైకాలజీ తరగతులు ప్రతిరోజు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ మధ్య తరచుగా గురుకులాలలో మరియు ప్రభుత్వ వసతి గృహాలలో చదివే విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం చాలా బాధాకరమని అన్నారు.విద్యార్థుల్లోనీ ఆందోళనను తగ్గించి,ఆత్మహత్యలను అరికట్టేందుకు వారికి అవగాహన కల్పించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.మోటివేషన్,ఆందోళన నుంచి బయటపడడం తదితర అంశాలపై అవగాహనతో పాటు గొప్ప గొప్ప వ్యక్తులు సాధించిన వారి యొక్క విజయాలను వివరించాలన్నారు.విద్యార్థులు తొలిసారి గురుకులానికి రావడంతో వారు కొంత ఆందోళనచెందుతున్నారన్నారు.అలాంటి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఎక్కువ సార్లు కలిసేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్, ఓయు జెఎసి చైర్మన్ బండి నరేష్ మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..



విశ్వంభర,నెల్లికుదురు: మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజు పల్లి కి చెందిన పెదగాని శ్రీహరి, తాళ్లపల్లి యాదగిరి, పెద్ద తండాకు చెందిన బాదావతు శాంతి లు స్వర్గస్తులు కాగా ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించారు.ఆయా కుటుంబాల వారికి గా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, బైరు అశోక్ గౌడ్,జెల్ల వెంకటేష్,ఇట్టె దేవేందర్ రెడ్డి,వెలిశాల దేవేందర్ రావు,దాసరి ప్రకాష్, కొయ్యడి కేదారి గౌడ్,జంగా వంశీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



విశ్వంభర, నిజామాబాద్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాదుకు విచ్చేసిన సందర్భంగా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గవర్నర్ కి పుష్పగుచ్ఛంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవర్నర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్, జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాది .కారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారుల ఆకస్మిక దాడులు



విశ్వంభర, కామారెడ్డి : ఏసీబీ అధి కారులు అవినీతి అధికారుల ఆట కట్టిస్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు లంచాలు తీసుకుం టున్న అధికారులను రెడ్?హ్యాండెడ్?గా పట్టుకుంటున్నారు. అంతేగాకుండా అక్రమాలు జరుగుతున్న పలు శాఖలపై ఆకస్మికంగా దాడులు చేస్తున్నారు. తాజాగా బుధవారం ఉదయం కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం పొందుర్తి ఆర్టీఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు.చెక్ పోస్టులో లారీల వద్ద నుంచి డబ్బులు తీసుకుంటున్న ప్రైవేట్ వ్యక్తులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. చెక్? పోస్టు సిబ్బంది నియమించుకున్న ఏజెంట్లు లారీ డ్రైవర్ల నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. చెక్ పాయింట్ వద్ద అధికారికంగా తీసుకుంటున్న డబ్బులను, ప్రైవేట్ ఏజెంట్ల వద్ద దొరికిన డబ్బులను అధికారులు లెక్కిస్తున్నారు. ప్రైవేట్? వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# పరిసరాలు బాగున్నప్పుడే ప్రజలు బాగుంటారు

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్




విశ్వంభర, గోల్నాక: పరిసరాలు బాగున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా బాగుంటారు ఆ దిశగా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని మున్సిపల్ సిబ్బందికి సూచన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ . బుధవారం గోల్నాక డివిజన్ వడ్డెర బస్తిలో రూ.13 లక్షలతో డ్రైనేజ్ పైప్లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. అనంతరం అంబర్పేట డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ తో కలిసి వివిధ ప్రాంతాలలో పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వారి సమస్యలను నేరుగా అధికారులతో మాట్లాడి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అన్నారు. రానున్న బోనాల పండుగ సందర్భంగా వివిధ ఆలయాల పరిసరాల పరిశుభ్రత, రోడ్ల మరమ్మత్తుల పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అంబర్పేట గోల్నాక డివిజన్ స్థానికులు, భారాసా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



విశ్వంభర,మహబూబాబాద్ : జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే మురళి నాయక మాట్లాడుతూ ఈరోజు మన పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు . అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంక మో గిస్తామని గుర్తు చేశా రు . మరియు జన్మదిన వేడుకలు సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి బ్రెడ్లు, పండ్లు , పాలు, పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మేడిపల్లి గ్రామ పంచాయతీ మిగులు పనులకు నిధులు మంజూరు




విశ్వంభర, మేడిపల్లి: జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి గ్రామంలోని మిగిలిపోయినా గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల కోసం 10 లక్షల నిధులు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు..కాగా మిగిలిపోయిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతూ మేడిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మవారికి అలంకరణ ఆభరణాలు అందజేత



విశ్వంభర,ఉప్పుగూడ: ఆషాడ మాసం బోనాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం హనుమాన్ నగర్ ఫేస్ 3 లో అమ్మవారి కి అలంకరణ కు కావాల్సిన ఆభరణాలు నాగరాజు గుప్తా దంపతులు దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు.ప్రెసిడెంట్ రావుల నరేందర్ మాట్లాడుతూ అమ్మవారి అలంకరణ కు ఆభరణములు ఇవ్వడం సంతోషం అని చెప్పు కొచ్చారు. అమ్మవారి కృప ఈ కుటుంబం ఉండాలని అన్ని వేళల సకల సంపదలు కలగాలని కోరుకుంటున్నాను అంటూ చెప్పు కొచ్చారు, ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రెటరీ పి యాదగిరి చారి, మరియు కమిటీ సభ్యులు యశ్వంత్,కిరణ్, సాగర్ లు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనాలకు వెంటనే మరమ్మత్తులు చేయిస్తాః ఎమ్మెల్యే అమిలినేని



విశ్వంభర, రాంపురంః సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రాంపురం గ్రామానికి వెళుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు అనంతరం అంగన్వాడి భవనాలు పెచ్చులూడుతున్నాయని మరమ్మత్తులు చేయించాలని ఎమ్మెల్యే కి విన్నవించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అంగన్వాడి భవనాలకు మారమ్మత్తులు చేయించి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



విశ్వంభర, హైదరాబాద్ః బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ కార్వాన్ బంజావాడి శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. దేవాలయం కమిటీ సలహాదారు ఏస్.సత్యనారాయణ, అధ్యక్షులు కే.భిక్షపతి, ఉపాధ్యక్షులు ఏ.వినాయకరావు, కార్యనిర్వహక సహ కార్యదర్శి వీ.క్రాంతి, కార్యదర్శి రాకేష్, సురేష్ తదితరులు ఎంపీ రవిచంద్రను బుధవారం కలిసి ఈనెల 20వతేదీన జరిగే బోనాల జాతరకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ సాదరంగా ఆహ్వానించారు.

# బీసీలకు రిజర్వేషన్లు చారిత్రాత్మకత నిర్ణయం



విశ్వంభర, షాబాద్:స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు చరిత్ర ఆత్మక నిర్ణయం అని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విశ్వంభరతో మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బీసీలకు గురించి బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులలోనే బీసీలకు తగిన గౌరవం కల్పిస్తూ వారిని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తుందని అన్నారు రాజకీయంగా బీసీలు ఉన్నత స్థానంలో నిలిచేందుకు రిజర్వేషన్లు ఎంతో దోహదపడతాయన్నారు బి సీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీల పట్ల కాంగ్రెస్కు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, ఫ్రీ బస్ ,రైతుబంధు, సన్న బియ్యం, లాంటి ఎన్నో పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్కరి సంక్షేమం కోరే ప్రభుత్వం ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి దొరకడం మన అదృష్టమని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా అన్ని గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుమ్మరి వేణుగోపాల్, పిసరి వెంకట్ రెడ్డి, పిసరి జగన్మోహన్ రెడ్డి, స్థిరంగాపురం అమరేందర్ రెడ్డి, పట్లోళ్ల రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ద

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన



విశ్వ ంభర, వలిగొండః యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అన్ని సక్రమంగానే ఉన్నాయని గుర్తించినారు ఈ కార్యక్రమంలో ఆరూరు గ్రామ పెద్దలు బండారు నరసింహారెడ్డి, పిసాటివీరారెడ్డి,చిలకమర్రి కనుక చారి, బండి రవికుమార్,ఆవుల స్వామి జినుకల దానయ్య , పోలే పాక యాదయ్య ఆవుల బిక్షపతి జినకల ఉదేష్, బోగారం దాసు తదితరులు పాల్గొన్నారు,

## ధర్మారెడ్డి పల్లి కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే



విశ్వంభర, వలిగొండః యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం చెరువు వద్ద ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను అధికారులతో రైతులతో కలిసి పరిశీలించి, అధికారులతో సమావేశం అయి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని సూచించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కాట్రాంక్టర్, ఇరిగేషన్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటి అధికారులు, నాయకులు, రైతులు పాల్గోన్నారు.

# ధర్మవరంలో నకిలీ మొబైళ్ల కలకలం



విశ్వంభర, ధర్మవరంః ధర్మవరం శాంతినగర్ లో నాగపూర్ నుంచి వచ్చిన కొంతమంది బృందాలుగా ఏర్పడి అమాయకులను టార్గెట్ చేసి నకిలీ మొబైల్స్ అమ్ముతున్నారు.ఇవాళ ఉదయం ధర్మవరం శాంతినగర్ లోని కొద్ది మంది యువకులకు 7000 రూపాయలకు ఒక మొబైల్ అమ్మగా వారిలో ఒకరికి ఆ మొబైల్ పై అనుమానం వచ్చి సెల్ పాయింట్ లో చెక్ చేపించగా అది నకిలీ మొబైల్ అని తెలియడంతో హుటాహుటిగా మొబైల్ అమ్మిన వారిని వెతుక్కుంటూ రైల్వే స్టేషన్ కి వెళ్లడంతో మొబైల్ అమ్మిన వారిని పట్టుకుని వారి వద్ద నుంచి డబ్బు తిరిగి తీసుకున్నానని నాలాగా ఇంకెవరు మోసపోకూడదని ఈ విషయాన్ని మీడియాకు ప్రభాకర్ వెల్లడించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి వందరోజుల కార్యాచరణ

**మిర్యాలగూడలో ఇకపై వారంలో రెండు రోజులు ప్రజా వాణిః ఎమ్మెల్యే బిఎల్ఆర్**



విశ్వంభర, మిర్యాలగూడ:సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డీఎస్పీ రాజశేఖర్ రాజు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ...ప్రతి బుధవారం,శనివారం ప్రజా సమస్యల ఫిర్యాదుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంనిర్వహించనున్నట్టు తెలియజేశారు. ప్రజా వాణిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు .నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు 100 రోజుల ప్రత్యేక కార్య చరణ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు.రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని , విష వ్యాధులు సోకకుండా పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు.వారానికి 5 వార్డుల చొప్పున డ్రైనేజీ పూడిక తీత పనులు నిర్వహిస్తామన్నారు.విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా వసతిగృహాలు,గురుకులాలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామాల నుండి పట్టణానికి వచ్చే వారికోసం మౌలిక వసతుల కల్పన చేయనున్నట్టు తెలియజేశారు.ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రాజీవ్ చౌక్ నుండి ఈదులగూడ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.నందిపాడు,చింతపల్లి ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు కొద్దిరోజులలోనే ప్రారంభం అవుతున్నాయని కొన్ని టెక్నికల్ సమస్యల మూలాన పనులు ఆలస్యం అయ్యాయని తెలియజేశారు.నియోజకవర్గంలో గంజాయి నివారణ కోసం పోలీసుల ప్రత్యేక చెకింగ్ పరికరాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలియజేశారు.అర్ధరాత్రి 11 తర్వాత రోడ్లపైకి వచ్చేవారు గుర్తింపు పత్రాలు కలిగి ఉండాలని లేనిచో పోలీస్ వారు తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు.పట్టణంలో శాంతి భద్రత కోసం పలు చోట్ల నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.నియోజకవర్గంలో , గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలలో తల దూర్చుతూ రౌడీయిజం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారుభూభారతిలో అన్ని భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసాం. ఇంకా అర్హులను గుర్తించి పంపిణీ చేస్తాము. రేషన్ కార్డులు పెరిగినందున బియ్యం తీసుకునేందుకు ఇబ్బందులు లేకుండా మరి కొన్ని కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మీ సలహాలు సూచనలు ఏమి ఉన్నా తెలియజేయండి ..మన ఊరి అభివృద్ధి కోసం మనం అందరం కలిసి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మీడియా మిత్రులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తాంఃఎమ్మెల్యే అమిలినేని



విశ్వంభర, కంబదూరుః కంబదూరు మండలం రాంపురం గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్ ,మండల పార్టీ నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలతో కలసి పాల్గొనగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామస్థులు వినతి మేరకు గ్రామంలో త్వరలోనే ఆర్వో ప్లాంట్ నిర్మించి గ్రామస్థులకు మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు.. పాఠశాలలో ఐదు తరగతులకు కేవలం రెండు భవనాలే ఉన్నాయని ఉపాధ్యాయులు తెలుపగా తాత్కాలికంగా బయట ఉన్న స్థలంలో షెడ్డు నిర్మించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఒకే కుటుంబంలో 7 మంది కుమార్తెలు ఉన్నారని తండ్రి చనిపోయారని చెప్పగా అన్ని రకాలుగా ఆదుకుంటామని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# మృతురాలి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



విశ్వంభర, రామన్నపేట:యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో కత్తుల బాలమణి (45) అనారోగ్యంతో మరణించడం జరిగింది. బాలమణి దహన సంస్కారాల కోసం వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి రూ.5,000/- నగదు వారి తండ్రిగారైన ఎడ్ల సుదర్శన్ రెడ్డి ద్వారా, బిఆరెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి రూ.5,000/- మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి తన వంతు సహాయం చేస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, గ్రామ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల రామచంద్ర రెడ్డి, వరికుప్పల భాస్కర్, సండ్ల లింగయ్య, తలారీ నర్సింహా, సండ్ల నర్సింహా, ఎడ్ల శ్రీధర్ రెడ్డి, రమేష్ సింగ్, దీక్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కత్తుల బాలమణి ఆకస్మిక మరణ వార్త తెలియగానే వాళ్ల కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ ఆది జాంబవ యువజన సంఘం తరఫున రూ.3,000/- ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య, ఉపాధ్యక్షులు తలారి శేఖర్, కోశాధికారి కురుమ వెంకటేష్, సహాయ కార్యదర్శి చెన్ని స్వామి, సహాయ కార్యదర్శి జింక లింగయ్య, సభ్యులు నకిరేకంటి మహేష్, చేగురి ముత్యాలు, కుల పెద్దలు జింక యాదయ్య, ఎర్రోళ్ల నరసింహ, తలారి నరసింహ, చేగూరి మల్లేష్, సండ్ల నరసింహ, గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



విశ్వంభర, హనుమకొండఃఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రతి వ్యక్తికి అవసరము అయిందని, విద్యార్థులు డిగ్రీ తోపాటు సాంకేతిక నైపుణ్యత పై అవగాహన కలిగి ఉండాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ని భౌతిక శాస్త్ర విభాగంలో ఎల్ఈడి బల్బులు తయారు చేసే విధానంపై నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాప్ ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సమావేశానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ మారుతున్న సమాజంపై టెక్నాలజీ ప్రభావం చాలా తీవ్రంగా ఉందని ప్రతిదీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు పోతున్నామని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకుంటే తమకు తాముగా నిలదొక్కుకోవడానికి దోహదపడుతుందన్నారు. డిగ్రీలతో ఉద్యోగ అవకాశాలు చాలా తక్కువ అని ఎంబిబిఎస్ చదివినప్పటికీ వల్ల ఏదన్న ఒక ప్రత్యేక విభాగంపై ఎండి చేస్తేనే డాక్టర్ వృత్తికి ఉపయోగం ఉంటుందన్నారు. సాధారణ బిఎసి డిగ్రీతో ఉద్యోగ అవకాశాలు దొరకడం చాలా కష్టమని, కాబట్టి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ తో కు పరిశ్రమలు స్థాపించుకోవడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణ మీకు ఎంతో దోహదపడుతుంది ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని , ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం ఈ రోజులలో చాలా కష్టంగా ఉంది కాబట్టి ఏదో ఒక రంగంలో విద్యార్థులు నైపుణ్యత కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజిక్స్ (భౌతిక శాస్త్ర) విభాగం ఇంచార్జ్,వర్క్ షాప్ కన్వీనర్ ఆచార్య వరలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ మాట్లాడుతూ ఫిజిక్స్ విభాగం నిర్వహించిన ఈ రెండు రోజుల సాంకేతిక శిక్షణ తరగతులను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ పూర్వ ఉద్యోగి మల్లేశం ఎల్ఈడీ బల్బులు తయారు చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ జితేందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఏ సరిత, డాక్టర్ బి సరిత, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ నాగయ్య డాక్టర్ ఆదిరెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అయినా కూడా భాష మారలేదు

**వ్యక్తిగత ఆరోపణలతో సీఎం స్థాయి మరిచి మాట్లాడుతున్నారు.**
**తుంగతుర్తి సభలో సీఎం బిఆర్ఎస్ పార్టీపై రాజకీయ దురుద్దేశంతో మాట్లాడిండు**
**బిఆర్ఎస్ 6.47 లక్షల రేషన్ కార్డులు ఇచ్చింది**
**19 నెలల్లో బీసీల కోసం మీరు ఏం చేశారో చెప్పాలి.**
**రమావత్ రవీంద్ర కుమార్**



విశ్వంభర, నలగొండః తుంగతుర్తి సభలో రేవంత్ రెడ్డి బిఆరెస్ పార్టీ మీద రాజకీయ దురుద్దేశ తో మాట్లాడారనీ బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు గా పనికిమాలిన మాటలతో అధికారంలోకి వచ్చారనీ,సీఎం అయినా సరే ఇంకా భాష మారకపోవడం దారుణం అన్నారు.కెసిఆర్,కేటీఆర్,మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లపై అవాకులు చావకులు మాట్లాడడం తగదనీ హెచ్చరించారు. సీఎం వస్తుండు అంటే... ఎదో అభివృద్ధి పథకలు వస్తాయని ప్రజలు భావిస్తారు,కానీ వ్యక్తి గత ఆరోపణలతో సీఎం స్థాయి దిగజారి మాట్లాడారనీ పేర్కొన్నారు.రేషన్ కార్డ్స్ ప్రక్రియ నిరంతరం గా జరిగేదేనని చెప్పారు.ప్రభుత్వ సొమ్ముతోప్రజలను, మహిళ సంఘాల మహిళ్లను బలవంతంగా సభకు తీసుకొచ్చా రనీ ఆరోపించారు.తెలంగాణలో బిఆరెస్ 6.47 లక్షల రేషన్ కార్డ్స్ ఇచ్చిందనీ గుర్తు చేశారు.కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ మీద ఎన్నో మాటలు చెప్పారు.19 నెలల్లో బీసీల కోసం ఏమి చేసారో చెప్పాలనీ డిమాండ్ చేశారు.బీసీ కమిషన్ ఏర్పాటు చేసి దాని రిపోర్ట్ నూ ఎందుకు బయటపెట్టలేదనీ విమర్శించారు.మీ చీకటి ఒప్పందాల కోసం మోడీని కలుస్తారు కానీ.. బీసీ రెసర్వేషన్ గురించి ఎందుకు అడగడం లేదన్నారు.కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల ఓట్ల కోసమే ఆర్డినేన్స్ డ్రామా అని అన్నారు.మోడీని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత సీఎం దే అన్నారు.ఎస్ ఎల్ బి సి టన్నెల్ నూ అవగాహన లేకుండా మొదలు పెట్టి కార్మికుల ప్రాణాలు బలిగోన్నారని తెలిపారు.డిండి ప్రాజెక్టునూ కెసిఆర్ నేశంకుస్థాపనచేసారనీ,రైతుభరోసా ఎగనామం ద్వారా వేల కోట్లు రైతులకు బకాయి పడ్డారు.జగదీశ్ రెడ్డి మీద వ్యక్తి గత ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నల్లగొండ మాజీ ఎమ్మెల్యేకంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ సభ పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరికాదన్నారు.కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను తెచ్చి పారించిన ఘనత కెసిఆర్ దే అన్నారు.కానీ నీళ్ళే రాలేదని అబద్దాలు చెప్పడం సీఎం స్థాయిలో తగదన్నారు. గతంలో నీళ్లు వచ్చినా రాలేదు అంటున్న మిమ్మల్ని అక్కడి ప్రజలు నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.ఆరు,ఏడు ఫీట్ల పొడవున్న మీ కాంగ్రెస్ నేతలు జిల్లాకు చేసిందేమిటో చెప్పాలనీ డిమాండ్ చేశారు.జగదీశ్ రెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధి కీ కృషి చేసారనీ,మూడు మెడికల్ కాలేజీలు,సాగర్ చివరి భూములకు సాగు నీళ్ళు,తర్మల్ పవర్ ప్రాజెక్టులు వేల కోట్ల అభివృద్ధి పనులు తెచ్చారనీ పేర్కొన్నారు. ఇట్లే ఉంటే తరిమితరిని కొట్టాల్సిన అవసరం వస్తదని హెచ్చరించారు.ఈ సమావేశంలోపార్టీ నేతలు నిరంజన్ వలి,రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మందడి సైదిరెడ్డి,బోనగిరి దేవేందర్, కటికం సత్తయ్య గౌడ్, పంకజ్యాదవ్, ప్రసన్నరాజ్,తదితరులు ఉన్నారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# విద్యార్థుల జీవితాలు కాపాడాలి

**కేజీబివి స్కూళ్ళలో పిల్లల ఆత్మహత్యలు**
**వీటిపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్షా సమావేశం నిర్వహించాలి**
**బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్**



**విశ్వంభర, హైదరాబాద్:** "మొన్న సంధ్య, నిన్న తనుషా మహాలక్ష్మి, నవీంద్ర.... ఈ రోజెవరూ? ... రేపు ఎవరూ...?"ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ చావులకు... కారకులు ఎవరు?"తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్,ఎస్సీ, ఎస్టీ కమీషన్, రాష్ట్ర మహిళా కమీషన్, బాలల హక్కుల కమిషన్ లు ఆఫీసులకే పరిమితం కాకుండా విస్తృతంగా పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేయాలి." గురుకులాలు, కేజీబివి స్కూళ్ళలో పిల్లల ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్షా సమావేశం నిర్వహించిఇకనైనా వీటిపై దృష్టి పెట్టి విద్యార్థుల జీవితాలను కాపాడాలనీ బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) కోరింది. ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలు మానసిక కుంగుబాటుకు లోనుకాకుండా మండలానికి ఇద్దరు చొప్పున కౌన్సిలర్స్ ను నియమించి పిల్లలకు కౌన్సిలింగ్ ఇప్పించాలనీ వారు కోరారు.వారు ఆ మండలం లోని పిల్లలందరికీ నిరంతరము కౌన్సిలింగ్ ఇచ్చేలా చూడాలి. పిల్లల మానసిక స్థితిని ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తూ ఈ కౌన్సిలర్స్ దృష్టికి తీసుకువస్తే వారికి తగువిధంగా కౌన్సెలింగ్ నిర్వహించి వారికి మనో ధైర్యాన్ని ఇవ్వడం వలన విద్యార్థుల జీవితాలను కాపాడవచ్చని అన్నారు. పిల్లలు ఆటపాటలలో ఎక్కువగా పాల్గొనేలా చేయాలి. ఉపాధ్యాయులు తమ స్వంత పిల్లలుగా చూసుకోవాలి. దూషించడం కొప్పడటం కాకుండా వాళ్ళు చదువులో వెనుకబడటానికి కారణం, వాళ్ళ కుటుంబ నేపథ్యం దృష్టిలో పెట్టుకొని పాజిటివ్ గా ఆలోచించాలి. మన ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే వారి సామాజిక నేపథ్యం చూడాలి. చాలా మంది పిల్లలు తెలిసి తెలియక సినిమాలు సామాజిక మాధ్యమాల ప్రభావంతో ప్రేమ వలయంలో పడిపోతున్నారు. కొంతమంది మృగాళ్లు స్కూల్ పరిసరాలు, ఆడపిల్లల ఇళ్ల చుట్టూ తిరుగుతూ ట్రాప్ లో పడేస్తున్నారని షీ టీమ్స్ కూడా అన్ని విద్యాసంస్థలను సందర్శిస్తూ వారికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. గురుకులాలు తదితర విద్యాసంస్థలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ముఖ్యమంత్రి, మంత్రులు స్పందిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం ఐతే కఠిన చర్యలు తీసుకుంటామని అనడం,సంఘటనలు జరిగితే కలెక్టర్లదే బాధ్యత అనడం పరిపాటి అయింది. కొద్దిరోజులు గడువగానే యథా తథంగా సమస్యలు ఉంటున్నాయి. నిరంతరము పర్యవేక్షణ చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం జరుగుతుంది. ఇది ఎంతమాత్రమూ సరైంది కాదు. అలాగే అన్ని విద్యాసంస్థల్లో టాయిలెట్స్, బాత్ రూమ్ లు సరిపోను ఉండేలా ప్రభుత్వం చూడాలి. రన్నింగ్ వాటర్ కొరతకూడ తీవ్రంగా ఉన్నది. టాయిలెట్స్, బాత్ రూం లు సరిపోను లేకపోవడం వల్ల పిల్లలు కాలకృత్యాలు తీర్చుకోవడం, స్నానాలు చేయటానికి సమయం సరిపోవడం లేదు. దాంతో పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో తరచుగా అనారోగ్యం పాలు కావడం జరుగుతుంది. భోజనంలో కూడా నాణ్యత లోపం లేకుండా చూడాలి. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ కమీషన్ ను నియమించి, ఆ బాధ్యత వారికి అప్పగించాలి. ప్రక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ ఫుడ్ కమీషన్ఏ ర్పాటు చేశారు. దాంతో ఫుడ్ కమీషన్ విస్తృతంగా తనిఖీలు చేస్తూ నాణ్యమైన భోజనం పిల్లలకు అందేలా చూస్తున్నది. మన రాష్ట్రంలో కూడా తెలంగాణ ఫుడ్ కమీషన్ ను ఏర్పాటు చేసి గురుకులాల్లో, ప్రభుత్వ స్కూళ్ళలో భోజనము తనిఖీ బాధ్యత దానికి అప్పగించినట్లైతే కొంతవరకు ఫలితం ఉంటుందని బాలల హక్కుల సంక్షేమ సంఘం అభిప్రాయపడుతోంది. అదేవిధంగా ఇప్పటికే మన తెలంగాణలో ఉన్న తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్, %బాజూ% కమీషన్, రాష్ట్ర మహిళా కమీషన్, బాలల హక్కుల కమిషన్ కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలను పర్యటించాలి, పర్యవేక్షణ చేయాలి. అన్ని రకాల విద్యాసంస్థలను విస్తృతంగా పర్యవేక్షణ ఆకస్మిక తనిఖీలు చేయాలి. ఇటీవల రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారద గారు ప్రయివేట్ కార్పోరేట్ కళాశాలల హాస్టళ్లను తనిఖీ చేసి వాటిల్లో ఉన్న అసౌకర్యాలను బట్టబయలు చేశారు. అట్లాగే ప్రభుత్వ గురుకులాలు,కేజీబివి స్కూళ్ళు, ఇతర పాఠశాలలను కూడా తనిఖీ చేయాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం కోరుతున్నది. తమ పర్యవేక్షణలో విద్యాసంస్థల్లో లోపాలుంటే బాధ్యులపై చర్యలకు వెనుకడకూడదు. గురుకులాల్లో, ప్రభుత్వ స్కూళ్ళలో ఏజెన్సీలు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. వాళ్ళు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వండిపెట్టేలా పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**విశ్వంభర, పటాన్‌చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.బుధవారం పటాన్చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు.ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్ పాఠశాలలవిద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.




# మధ్యాహ్నా భోజనం పరిశీలన

**విశ్వంభర, త్రిపురారం:** త్రిపురారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను మండల ప్రత్యేక అధికారి వీ. లీలా ఆకస్మికంగా సందర్శించి ,తనిఖీ నిర్వహించడం జరిగింది. మధ్యాహ్న భోజనంను పరిశీలించి మెనూ ప్రకారం సక్రమంగా ఉన్నదా లేదా చూసి సంతృప్తి చెంది మరియు టెండర్ల ద్వారా సరఫరా చేయబడిన సరుకులను చూసి నాణ్యత ప్రమాణాలను పరిశీలించనైనది.పాఠశాలలో విద్యార్థినిలు ఎలాంటి అసౌకర్యాని కి గురికాకుండా చూడాలని పాఠశాల వాతావరణాన్ని పరిశుభ్రం గా ఉంచాలని నాణ్యమైన చదువుతోపాటు నాణ్యమైన భోజనం కూడా మెనూ ప్రకారము ప్రతిరోజు విద్యార్థులకు అందిస్తూ వారి యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూలు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని భవిత సెంటర్లో తనిఖీ చేసి వారికి వచ్చిన మెటీరియల్ లను పరిశీలించి స్టాక్ రిజిస్టర్ లో నమోదును తనిఖీ చేయడం జరిగినది. స్థానిక మండల అభివృద్ధి అధికారి కున్ రెడ్డి విజయకుమారి మినీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలించడం జరిగినది. స్థానిక మండల రెవెన్యూ అధికారి గాజుల ప్రమీల హాస్టల్ హాస్టల్ లను పరిశీలించి మధ్యాహ్న భోజనము నాణ్యతను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు,స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, భవిత ఐఇఆర్పీలు శ్రీను ,జానీ పాషాలు పాల్గొనడం జరిగినది.



# విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు దోహదం

**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి ,గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు, జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ,ప్రజల భాగస్వామ్యం మహా దాతల ,దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ ,మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి., శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన యాదవులలో రాజకీయ చైతన్యం తీసుకొస్తాం

**విశ్వంభర, జగిత్యాల:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేసి గ్రామ గ్రామాన యాదవులలో రాజకీయ చైతన్యం తీసుకొస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.. కథలాపూర్ మండలం పెగ్గెర్ల గ్రామ యాదవ సంఘ భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాదరవేని రామాంజనేయులు యాదవ్, రాచర్ల రవి యాదవ్ నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియామకమైన బొడ్డు బాలు యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమ స్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన విషయాలు చర్చించారు. అనంతరం పెగ్గెర్ల గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 38 మంది సభ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో పెగ్గెర్ల గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు సభ్యులు.అందుగుల సంజీవ్,చిన్నవేణి ఎర్రన్న, దానవేణి మల్లేశం, చిన్నవేణి గంగ మల్లయ్య, చిన్నవేణి సురేష్, చిన్నవేణి చిన్న గంగారం,చిన్నవేణి మల్లేశం, చిన్నవేణ గణేష్ పాల్గొన్నారు



# పిచ్చిరెడ్డికి నివాళులు



**విశ్వంభర, నకిరేకల్:** నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన అలుగుబెల్లి నాగిరెడ్డి గారి తండ్రి అలుగుబెల్లి పిచ్చిరెడ్డి దశదిన కర్మ సందర్భంగా వారి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# పిన్ కోడ్ మార్పుకు సంబంధించి ప్రజలకు సూచన

**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇప్పటి వరకు వారు ఉపయోగిస్తున్న 506101 పిన్ కోడ్ బదులుగా, ఇప్పటి నుండి 506102 పిన్ కోడ్ ఉపయోగించాల్సిందిగా మహబూబాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫిస్ నయీముద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వచ్చిన సాంకేతిక మార్పుల వల్ల ఉత్తరాల డెలివరీ జాప్యం తగ్గించుటకు పిన్ కోడ్ మార్పు అవసరం ఉందని, ముఖ్యంగా మహబూబాబాద్ కొత్త బజారు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి 506102 పిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జగదేవపూర్ నూతన ఎస్ఐకి సన్మానం



**విశ్వంభర, జగదేవపూర్:** జగదేవపూర్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ రెడ్డి సార్ ను మర్యాదపూర్వకం గా కల్సిన తీగుల్ బీఆర్ఎస్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి – వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గజ్వేల్, తీగుల్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ వార్డ్ మెంబర్లు బట్టు ఎల్లా రెడ్డి మరియు శ్రీరామ్ రెడ్డి, తీగుల్ గ్రామ మాజీ రైతు బంధు కమిటీ అధ్యక్షులు ఉప్పల అశోక్, మాజీ సర్పంచ్ ఐలయ్య పాల్గొన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ బోనాల జాతర



**విశ్వంభర, బషీర్ బాగ్:** దూద్బౌల్లి లోని ఉందా బజార్ లోని శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ కమిటీ చైర్మన్ డి.ఆనంద్ గుప్తా తెలిపారు. బోనాల జాతర ఉత్సవాలను సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఆనంద్ గుప్తా మాట్లాడుతూ 21, 26వ తేదీన అమ్మవారికి అభిషేకం పూజ 21వ తేదీన అమ్మవారి ఘటం ఊరేగింపు మందిరం నుంచి ప్రారంభమై ఢిల్లీ దర్వాజాకు చేరుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ పైనీరు ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటాచలం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింహారావు ఆలే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు రాజేందర్ ముదిరాజ్, కమిటీ ప్రతినిధులు శ్రీనివాసచారి సంతోష్ గుప్తా సుధాకర్ పాల్గొన్నారు.

# క్లస్టర్, బూత్ కన్వీనర్లతో సమావేశం



**విశ్వంభర,రాప్తాడు:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు, మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి ,మండల క్లస్టర్ సంబంధించిన బూత్ కన్వీనర్లతో ,కో కన్వీనర్లతో, యూనిట్ ఇన్చార్జిలతో ,కో ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల కన్వీనర్ పంపుకొండ, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్టా, రాష్ట్రకురబ సాధికార సమితి అధ్యక్షులు గంగలకుంట రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి గంగపుత్రుల ప్రత్యేక పూజలు



**విశ్వంభర, మెట్ పల్లి:** పట్టణ గంగాపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మహాలక్ష్మమ్మకు గొల్లెండ్లతో ఊరేగింపుగా పట్టణ గంగపుత్ర సంఘ భవనం నుండి పోచమ్మ ఆలయం వద్ద పూజలు చేసి పలు వీధులలో ఊరేగించుచు మహా లక్ష్మమ్మ ఆలయం వరకు వెళ్లి మహా లక్ష్మమ్మ అమ్మవారికి బెల్లం అన్నం నైవేద్యం బోనంతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గొల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి బోనంతో నైవేద్యం సమర్పిస్తామని అన్నారు. సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు మంచిగా సమృద్ధిగా పండాలని అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుచుకుంటూ అమ్మవారి కి గంగపుత్రులు మొక్కలు తీర్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, గంగపుత్ర సంఘాల అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య. ఆర్మూర్ నరేందర్.ఆర్మూర్ రాజేష్. పారిపెల్లి శంకర్. ఆర్మూర్ గంగారం. మగ్గిడి సురేష్. వాల్గోట్ సాయిలు. పారేపల్లి కిషన్. మాన్కాల పోచయ్య,తోపార%శీ%. రాజేందర్, ఆర్మూర్ పోచయ్య. దీటి దీపక్. సుంకిట విజయ్. పర్రే రతన్. గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జూలై 23న విద్యాసంస్థల బంద్




**విశ్వంభర, హైదరాబాద్:** ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందంటూ ,తెలంగాణ రాష్ట్రంలో వున్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23 వ తారీఖున విద్యాసంస్థల బందుకు పిలుపునిస్తున్నట్లు హైదరాబాదు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గోడపత్రికను ఆవిష్కరించారు.

# జాగృతి పోరాటంపై బీసీ చౌక్ పుస్తకం..

**కవితకు అందజేసిన రాష్ట్ర నేత డా.శ్రీకాంత్ గౌడ్.**



**విశ్వంభర,ఇనుగుర్తి:** తెలంగాణ జాగృతి గత సంవత్సరం నర నుంచి చేస్తున్న పోరాటాలను అభినందిస్తూ కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొ.చింతం ప్రవీణ్ బిసిచౌక్ పుస్తకాన్ని రాశారు. దీనిని మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన జాగృతి రాష్ట్ర సీనియర్ నేత డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బుధవారం ఆమె నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ బిసి సాహితీ పరులను ఏకం చేసి ఈ తరహా పుస్తకాలను మరెన్నో తీసుక రావాలని కవిత ను కోరారు, సానుకూలంగా స్పంచిన కవిత ఆ దిశగా త్వరలో కొన్ని కార్యక్రమంలు తీసుకుందామని చెప్పినట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# రక్షణ నిధులను కాజేసే కుట్రను భగ్నం చేయాలి



**విశ్వంభర, హైదరాబాద్:** రైతుల పోరాటాన్ని కాదని కార్పొరేట్లకు వేల ఎకరాలు కట్టబెడతామంటున్న నారా లోకేష్ ప్రకటనను ఖండించిన సంయుక్త కిసాన్ మోర్చా ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు. బెంగుళూరు ఎయిర్ పోర్టు సమీపములో ని దేవనహళ్ళి వద్ద ఏరోస్పేస్ పార్కు ఏర్పాటు చేసే ప్రతిపాదనను స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ 1198 రోజుల చారిత్రాత్మక పోరాటం చేశారు. రైతుల నుండి, పౌర సమాజం నుండి వచ్చిన స్పందనను మన్నించి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ భూ సేకరణను ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు, దీనిని దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ స్వాగతిం చాయి. అయితే వెనువెంటనే ఆంధ్రప్రదేశ్ ఐ.టి. శాఖామాత్యులు నారా లోకేష్ గారు 8000 ఎకరాల భూమిని యిస్తామని ప్రకటన చేయటాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. లేపాక్షి నాలెడ్జ్ పార్కు భూముల రైతుల ఆమోదం లేకుండ, 2013 భూసేకరణ చట్టపరమైన నష్టపరిహారం చెల్లించకుండా రైతుల భూములు కట్టపెట్టేందుకు ప్రభుత్వానికి అధికారం లేదు.నరేంద్ర మోడి ప్రాపకంతో రిలయన్స్ అనిల్ అంబాని, గౌతం అదానిలు వేలాది కోట్ల రూపాయల రక్షణ నిధులను కాజేసే కుట్రను భగ్నం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. కన్వీనర్ , ఎ.పి.రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, సంయుక్త కిసాన్ మోర్చా, ఆంధ్ర ప్రదేశ్, మాజీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ లోక్ సభ ఎంపీ వడ్డే శోభనాద్రీశ్వర రావు ప్రకటనలో తెలిపారు.

# రామచందర్‌రావుకు సన్మానం




**విశ్వంభర, హైదరాబాద్:** బీజేపీ రాష్ట్రాధ్యక్షుడిగా రామ్‌చందర్ రావు బాధ్యతలు స్వీకరించిన సంధర్భంగా రంగా రెడ్డి జిల్ల కోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన అభినందన సభలో వారిని శాలునతో సన్మమానించి అభినందనలు తెలిపిన రంగా ప్రవీణ్ కుమార్, గులగారి కృష్ణా, పైల్ల అరవిందా రెడ్డి, పిటం ప్రదీప్, సంఘిశెట్టి నరసింహా, వెంకట్ రావ్, న్యాయవాదులు పాల్గొన్నారు.ద

# ప్రతి పల్లెకు బీటీ రోడ్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**విశ్వంభర, పరిగి:** పూడూరు మండల పరిధిలోని చిట్టెంపల్లి నుండి లాల్ పహాడ్ వరకు నూతనంగా రూ.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బిటీ రోడ్డు పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడు తూ...ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లక అధిక ప్రాధాన్యతఇస్తున్నామని,పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు ప్రతి పల్లెకు బీటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లేన్లుగా రోడ్డును నిర్మిస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం,అభివృద్ధిపై దృష్టి పెట్టిందని, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, డిసిసి ఉపాధ్యక్షులు లాలు కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, ఎస్టీ సెల్ పరిగి మండల అధ్యక్షులు తౌరియా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, డిసిసి కార్యదర్శి పెంటయ్య, కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వెంకట దాస్, నాగవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడాలి



**విశ్వంభర, నల్లగొండ:** డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నల్లగొండ రీజినల్ కో ఆర్డినేటర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించిచారం. ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పెరిక మధు,సీనియర్ కౌన్సిలర్ పున్న న్నఅంజయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ కౌన్సిలర్స్ సుధాకర్,శంకర్,కిషోర్, ఖలీల్,లింగస్వామి,కృష్ణ,అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి బలమైన ఉద్యమాలు

**పెండింగ్ ప్రాజెక్టులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలి**
**బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు అన్యాయం**
**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**




**విశ్వంభర, నల్లగొండ:** నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చెప్పారు.బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండ పట్టణంలో ఈనెల15న విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి గా నెల్లికంటి సత్యం,సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్ లతోపాటు 45మందిని కౌన్సిల్ సభ్యుగా, 13మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.నల్లగొండ జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిర్ణీత కాలవ్యవధిని, ప్రకటించి అందుకు సరిపడా అధిక నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాని కోరారు.కరువు పీడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడం కోసం ఆనాడు కేసి ఆర్ డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేశారు తప్ప,ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా ప్రాజెక్టు డిపిఆర్ ఆమోదించకుండా,ప్రాజెక్టుకు ఎక్కడినుండి నీరు తెస్తారో దానిపై స్పష్టత లేకుండా చేశారని ఆరోపించారు.తెలంగాణ కు తీవ్ర అన్యాయం చేసి నీటిని తరలించుకుపోయేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టును సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడిత సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యంతో అనారోగ్యలకు గురై ప్రాణాలను ప్రాణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు ప్రాంతంలోని కిష్టాపురం,గట్టుప్పల చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి ప్రాంతాలలో విచ్చలవిడిగా ఫార్మ కంపెనీ నెలకొల్పేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని వాటిని తీవ్రంగా వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.చౌటుప్పల్ ప్రాంతంలోని దివిస్ ఇలాంటి కెమికల్ కంపెనీ ద్వారా వెలువడే కాలుష్యం తో ఆ ప్రాంతం ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని ఆ ప్రాంతంలో ఎక్కడ బోర్ వేసిన కెమికల్ ఆయిల్ తో కూడిన రంగు మారిన కెమికల్ నీరే వస్తుందని ఆరోపించారు. అలాంటి దివిస్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడతా మన్నారు.నల్గొండ జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నదని ప్రస్తుత పరిస్థితులలో రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుకు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలో ఆయిల్ ఫామ్ పరిశ్రమలను నెలకొల్పాన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు,ఎస్ సి వర్గీకరణ లాంటి అంశాలను సిపిఐ స్వాగతిస్తుందన్నారు .కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే తమిళనాడు రాష్ట్రం తరహాలో 42 శాతం రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,బొల్గురి నర్సింహా, గురిజ రామచంద్రం,నల్ప రాజు రామలింగయ్య,టి. వెంకటేశ్వర్లు,ప్రజ్యానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కె.ఎస్.రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు..

**మహిళా సంఘాలకు రూ. 58 కోట్ల 24 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ**
**రూ.11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ**
**మహిళా సమాఖ్య సభ్యుల కుటుంబాలకు రూ.12 లక్షల ఇన్సూరెన్స్ పథకాల అందజేత**
**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**
**భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళా సమాఖ్యసభ్యులు**




**విశ్వంభర, పటాన్‌చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తోందని ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.పటాన్ చేరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు మంజూరైన 11కోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చేరు నియోజకవర్గం లో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరమన్నారు. ఒక మహిళ చదువుతోపాటు ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని..ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి తార్కానమని అన్నారు.ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని తన తల్లి ఎప్పుడు చెబుతూ ఉండేదని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు.ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని.. ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం..ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుందని.. ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే జిఎంఆర్ కొనియాడారు .మృతులకుటుంబాలతో పాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్ చేరు నియోజ కవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, డిఆర్డిఏ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చేరు డిఎస్పి ప్రభాకర్, ఎంపీడీవోలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలి




**విశ్వంభర, హైదరాబాద్:** అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు వివిధ కళాశాలల్లో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ధృహన్, శివశంకర్ లు అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ ( ఏబీవీపీ ఓయూ) శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యానగర్ ఓయూ ఎంట్రన్స్ వద్ద ఒడిశా రాష్ట్రంలోని బాలేశ్వర్లో సౌమ్యశ్రీ బిషీ కి న్యాయం చెయ్యాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒడిశా లో ఎఫ్ఎం కళాశాలలో చదువుతున్న సౌమ్యశ్రీ బిషీ అనే ఏబీవీపీ కార్యకర్తను ఆ కళాశాలలో తనకు చదువుచెప్పే శాఖాధ్యక్షుడు తనను లైంగికంగా వేధిస్తూ ఇబ్బంది పెడుతున్నాడని కళాశాల అంతరంగిక కమిటీకి కంప్లైంట్ చేసిన తరుణంలో హెచ్ ఓ డి తో కుమ్మకైన ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు సౌమ్యశ్రీ మనస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా తన క్యారెక్టర్ అస్సాసినేట్ చేసిన తరుణంలో మనస్థాపానికి లోనైన సౌమ్యశ్రీ ఆత్మాహుతికి పాల్పడిన సందర్భంగా ఎక్కడ తనపేరు బద్నాం అవుతుందో అని మొసలి కన్నీరు కారుస్తూ ఎన్ ఎస్ యు ఐ , కాంగ్రెస్ కార్యకర్తలు హుటాహుటిన నిరసన తెలపడం సిగ్గుచేటని అన్నారు.సౌమ్యశ్రీ ఆత్మ శాంతించాలన్నీ తనకు న్యాయం జరగాలన్న ఎన్ ఎస్ యు ఐ నాయకులను అలాగే శాఖాధ్యక్ష్యుని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి పృథ్వి తేజ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు, యూనివర్సిటీ నాయకులు చిరంజీవి,భాస్కర్,అన్వేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్

**ఈ చారిత్రక ఘట్టంలో నేను భాగస్వామ్యం కావడం నాఅదృష్టం**
**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ ను కామారెడ్డిలో ప్రవేశపెట్టాను**
**బిల్లు చేసిన సమయంలో పీసీసీ అధ్యక్షులుగా పాత్ర పోషించాను**
**అక్టోబరులో హైదరాబాద్లో ఓబీసీ సలహా మండలి సమావేశాలు**
**బెంగుళూరు ఓబీసీ సలహా మండలి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.**



**విశ్వంభర, బెంగళూరు:** మనమెంతో మనకాంత అన్న నినాదాన్ని సమగ్రంగా అమలు చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కలలు కన్న బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నదని, దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కర్ణాటక లో ముఖ్యమంత్రి, ఓబీసీ సలహామండలి చైర్మన్ సిద్దిరామయ్య అధ్యక్షతన జరుగుతున్న ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రసంగించారు. ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొనగా తాను అప్పట్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిసి డిక్లరేషన్ ను ప్రతిపాదించడం జరిగిందని అన్నారు.ఇప్పుడు ప్రభుత్వం వచ్చాక నాకు టీపీసీసీ ఆదక్షులుగా అవకాశం వచ్చిందని అటు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి అగ్రవర్ణ నాయకులు అయినా బిసి రిజర్వేషన్లకు సంపూర్ణ సహకారాన్ని అందించి రిజర్వేషన్లు అన్ని రకాలుగా న్యాయ, చట్ట, రాజకీయ పరంగా ఎక్కడ ఇబ్బందులు కాకుండా అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ లో అగ్రవర్ణ నాయకులు అయినా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లు అంశంలో తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ పై సబికుల చేత హర్షద్వానాలు చేయించారు.ఏఐసీసీ అగ్రనేత భారత్ జొడో యాత్రలో బిసి రోజా6 అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారని అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కమిషన్, బిసి డెడికేషన్ కమిషన్, కులఘనన, అసెంబ్లీలో బిల్లు, గవర్నర్ కు ఆర్డినెన్సును ఇలా అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నారని వివరించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, తాను బిసిల రిజర్వేషన్ల గురించి సైనికులాగా పని చేస్తున్నామని అన్నారు. ఇంతటి విప్లవాత్మక చారిత్రక ఘట్టంలో తనను అగ్రభాగ స్వామ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా బిసి రిజర్వేషన్లు కార్యక్రమంలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలవడం గర్వంగా ఉందని అన్నారు. అక్టోబరు నెలలో ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించనున్నామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్ యాదవ్, మాజీ ఎంపీ లు వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# సస్పెండ్ చేసే అధికారం మండల శాఖకు లేదు

**ఝాన్సీ రెడ్డి ఒంటెద్దు పోకడలు మానుకోవాలి**
**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ బహిష్కృత నాయకులు**



విశ్వంభర తొర్రూరు:కాంగ్రెస్ పార్టీ నియమావళి ప్రకారం పార్టీ మండల స్థాయి నాయకులను సస్పెండ్ చేసే అధికారం మండల కమిటీకి లేదని కాంగ్రెస్ బహిష్కృత నాయకులు స్పష్టం చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ బహిష్కృత నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని గత కొన్నేళ్లుగా అంకితభావంతో పనిచేశామని , పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశామని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో వేధింపులు ఎదుర్కొని ...పార్టీని వీడకుండా పనిచేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనే సంతోషం లేకుండా తమపై లేనిపోని అబాండాలు వేసి సస్పెండ్ చేస్తున్నట్లు మండల కమిటీ ప్రకటించడం విడ్డూరం అన్నారు. పార్టీ నిబంధనల ప్రకారం తొలుత షోకాజ్ నోటీసు ఇవ్వాలని,దానితో సంతృప్తి చెందకుంటే అప్పుడు ఏదైనా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. పార్టీ నియమావళికి విరుద్ధంగా ఝాన్సీ రెడ్డి సొంత ఎజెండా అమలు చేస్తూ పార్టీ నాయకులను సస్పెండ్ చేసిన తీరు అభ్యంతరకరమన్నారు. మండల మాజీ అధ్యక్షుడు, ఇతర మండల స్థాయి నాయకులను సస్పెండ్ చేసే అధికారం మండల శాఖకు లేదని స్పష్టం చేశారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన తర్వాత ఝాన్సీ రెడ్డి ఒంటెద్దు పోకడలతో పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెడుతుందని తెలిపారు. కష్టకాలంలో పనిచేసిన మాలాంటి నికార్సైన కార్యకర్తలకు అవమానాలే మిగులుతున్నాయని తెలిపారుఝాన్సీ రెడ్డి వెనక ఉన్న నాయకులంతా ఆలీబాబా అరడజన్ దొంగలని,వారిని నమ్మి ప్రాణ సమానులైన కార్యకర్త లను పక్కన పెట్టడం బాధాకరమన్నారు. పార్టీకి వ్యతిరేకంగా తామెక్కడ మాట్లాడలేదని, ఝాన్సీ రెడ్డి వైఖరినే ఎండగట్టామని స్పష్టం చేశారు. తీరు మార్చుకోకపోతే మళ్లీ ఝాన్సీ రెడ్డిని అమెరికా పంపించడం ఖాయమని స్పష్టం చేశారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకోవడానికి మరో ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకుంటామని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, నాయకులు చిట్టి మల్ల మహేష్, బాలు నాయక్, తమ్మడపల్లి సంపత్, దేవరకొండ శ్రీనివాస్, ధర్మారపు మహేందర్, జీనుగ రవీందర్ రెడ్డి, ధర్మారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే



విశ్వంభర, హనుమకొండః వరంగల్కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో మహిళలను రాజకీయంగా చైతన్యపరచి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా అధినేత్రి ఆలోచన! అధ్యయనం! ఆచరణ!" మహిళా నాయకత్వ శిక్షణ శిబిరం హంటర్ రోడ్డులోని %ణ% కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలోకి వస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, నాయకత్వం చూపే మహిళలకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు.మహిళలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, ఆచరణలోకి తేవడం ద్వారా సమాజం మెరుగు పడుతుంది. అలాంటి నాయకులను తయారు చేయడం కోసం ఈ శిక్షణ శిబిరం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,యువజన మహిళా కాంగ్రెస్ నాయకురాలు సాగరిక,శ్వేత,మహిళా కాంగ్రెస్ నేతలు, మహిళా మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన విభాగ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయం




విశ్వంభర, జనగామః జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం ఎంపీటీసీ పరిధి మన్ పహాడ్,గొల్లపల్లి గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో క్లస్టర్ ఇంచార్జీ ఏల.సుందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా సమావేశంలో మండల ఇంచార్జీ రాష్ట నాయకులు దరావత్ గాంధీ నాయక్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి ఇప్పటికి 18 నెలలు గడుస్తున్న ఏ పథకాన్ని సరిగ్గా అమలు చేయని ఈ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మార్పు పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ ప్రధాన కార్యదర్శి చింత.రవి,క్లస్టర్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ.మల్లేశం, అధికార ప్రతినిధి సుడిగేల.హనుమంతు,మాజీ ఎంపీపీ కొల్లూరి.సోమయ్య, మాజీ మండల రైతు కో-ఆర్డినేటర్ఇదునూరి.నరసింహారెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆనంతోజు.క్రిష్ణ మూర్తి,డైరెక్టర్ లు జోగు.సోమనర్సయ్య, కుతాటి.నరసింహులు, మండల పార్టీ నాయకులు కోతి.ప్రవీణ్ ,వంగ.అర్జున్, గొడుగు.మల్లికార్జున్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బానోత్.నవీన్ నాయక్,మాజీ సర్పంచ్ బిళ్ల.అంజమ్మ యాదవరెడ్డి, వర్ర.మధు,చింత.సోమయ్య, శీల.తిరుమలేష్, కారుపోతుల.గిరి,బస్వ.వెంకన్న,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షుడు ఏళ్ళబోయిన.గిరి యదవ్, ప్రధాన కార్యదర్శి,తాళ్లపెల్లి. మహేష్,తీగల.సత్యనారాయణ,బట్ట. సైదులు,సీనియర్ నాయకులు మరాఠీ.మల్లేష్, మోలుగురి. యాకయ్య, ఇదునూరి.శేఖర్ రెడ్డి, మొలుగురి. సోమనర్సయ్య, ఓడపెల్లి.రవి, చింత.యాదగిరి, చింత.లక్ష్మయ్య,పరుశరాములు,తాళ్లపెల్లి.యాదగిరి, మరాఠీ .క్రిష్ణ,బిళ్ల.యాదవ రెడ్డి, నెల్లుట్ల.రత్నాకర్ రావు, దావుల. వెంకన్న ,దామెర. భిక్షపతి, యాదగిరి,దానం. భిక్షమయ్య, బస్వ.సోమనర్సయ్య, చింతకింది. నాగయ్య, శ్రీహరి, కోల.సోమయ్య ,వేల్పుల.మల్లయ్య, వెంకి. ఎల్లయ్య,లక్ష్మయ్య,వర్రె ఏర్రయ్య, తీగల.పరుశరాములు,బట్ట యాదగిరి,యాకయ్య,బట్ట. సైదుల్, యాదగిరి,వేణు, రామగిరి .ఉప్పలయ్య, యువజన నాయకులు గుండె.రమేష్,పరుశ రాములు,చింత.యాకన్న, శేఖర్,ఉపేందర్, ఒడ్డిరాజుల. లక్ష్మణ్, బోడపట్ల నవీన్,మహేష్,నరేందర్, ఉప్పుల.మహేష్,సామ్రాట్ జోగు.కిరణ్, ఓడపల్లి.వెంకటేష్ (టీంకు)ముఖ్య నాయకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**ఇష్టంతో కష్టపడి చదవాలి**
**ఆకతాయిల వేధింపులను గుర్తించి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.**
**స్వీయరక్షణ మెలుకువలు నేర్చుకోవాలి**
**చిన్న చిన్న సమస్యలకు భయపడి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయొద్దు**
**సమాజ అభ్యున్నతికి బాలికల చదువు ఎంతో దోహదం**
**సోషల్ మీడియా ప్రభావానికి, ఇంటర్నెట్ స్నేహానికి గురికావద్దు**
**సూర్యాపేట ఎస్పీ కె.నరసింహః**




విశ్వంభర, సూర్యాపేటః పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహా ముఖ్యఅతిథిగా హాజరై మీకు బరోసా కల్పించడానికి వచ్చాం అంటూ బాలికలకు సామాజిక అంశాలు, చదువుల ప్రాముఖ్యత, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం, ఆకర్షణల, బాలికలకు దృడ సంకల్పం, మానసిక ధైర్యం, వేధింపులపై పిర్యాదు చేయడం, సమస్యలను ఉపాధ్యాయులకు తెలియజేయడం అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్పీ నరసింహా మాట్లాడుతూ బాలికలు మానసిక సంకల్పము, మానసిక దృఢత్వం, మానసిక ధైర్యము కలిగి ఎలాంటి సందర్భాలనైనా ఎదుర్కొని నిలబడాలి అన్నారు. ఎవరైనా వ్యక్తులు బాలికలను, విద్యార్థులను తాకుతున్నట్లయితే అది ప్రేమగా తాకుతున్నారా, చెడు ఉద్దేశ్యంతో తాకుతున్నారా, శరీరభాగాలు వత్తిడికి గురి చేస్తున్నారా అనేది బాలికలు, విద్యార్థినిలు గుర్తించాలి, ఇలాంటి సందర్భాలలో ఎలాంటి భయాందోళనకు గురి అవ్వకుండా మన తల్లిదండ్రులకు గాని మన ఉపాధ్యాయులకు గాని విషయాన్ని తెలియచేయాలి. అసాధారణ పరిస్థితుల్లో బాలికలకు, మహిళలకు వ్యక్తిగత మానసిక ధైర్యం చాలా విలువైనవి అన్నారు. వేధింపులపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని డయల్ 100, షిటీమ్స్ 8712686056 కు పిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. బాలికల మహిళల రక్షణలో శాఖ నిరంతరంగా పని చేస్తుందని అన్నారు. మహిళల రక్షణకు నూతన చట్టాలు రూపొందించబడి బలోపేతం చేయబడ్డాయని అన్నారు. నిత్యజీవితంలో బాలికలు ఎక్కడో ఒక చోట వేధింపులకు గురి అవుతూనే ఉన్నారు ఇలాంటి వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేస్తేనే మనం రూపుమాపగలం అన్నారు. ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయవద్దు అని కోరారు. విద్యార్థిని లకు ఆకతాయిల నుండి ప్రేమ అంటూ ఇబ్బందులు వస్తాయి, సమస్యలు సృష్టిస్తారు వీటి వల్ల దృష్టి మరలకుండా దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు కృషి చేయాలి క్రమశిక్షణతో చదువుకోవాలి అన్నారు. సమస్యలకు కుంగిపోకుండా దృడ సంకల్పంతో లక్ష్యాలను సాధించడానికి ముందుకుసాగాలి, ఉన్నతన స్థానం సాధించాలి అన్నారు. ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టా లాంటి సోషల్ మీడియాలో బాలికలు వ్యక్తిగత సమాచారం ఫోటోలు పెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతాయని వీటిని పరిచయస్తులో, అపరిచితులో మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడతారని తెలిపారు.మహిళా పోలీసు సిబ్బంది గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు.. పోలీస్ కళాబృందం సభ్యులు సోషల్ మీడియా ప్రభావం, వేదింపులు నిర్మూలించడం పై సాంస్కృతిక, జానపద పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎంఈవో దారా సింగ్, ఎస్ ఐ శ్రీకాంత్, పాటశాల హెడ్ మాస్టర్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# విద్యార్థులకు సైన్సు,గణితం అంటే భయం తొలగాలి




విశ్వంభర,కల్వకుర్తి :మండల పరిధిలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్సు మరియు శాస్త్రీయత అలాగే గణితంలో మెలకువలు అనే అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు అవగాహన కల్పించారు.సులువుగా గణితం చేయడం గణితం అంటే భయం పోగొట్టడం తదితర అంశాలను కూలంకషంగా తగిన ఉదాహరణలతో వివరించి విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు మరియు గణిత నిపుణులు చంద్రయ్య నల్లగొండ జిల్లా జీవీ సభ్యులు కరీం,జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్ కార్యదర్శి నెహ్రూ ప్రసాద్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు.గ్రామ పెద్దలు తలుసాని కిషోర్ సమకూర్చిన గణితం సులువుగా రావడానికి క్యాలిక్యులేటర్ గేమ్స్ అనే పుస్తకాలను 200 విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత,శ్రీనివాసులు, శ్యామల దేవి, ఆనంద రెడ్డి, నారాయణ గౌడ్, నరసింహ , పాండు ,యాదయ్య గౌడ్ నరసింహ గౌడ్ మన్నూర్, ప్రభావతి ,మహేష్, జైపాల్ ,దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల అందజేత



విశ్వంభర, జనగాంః పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరం.అందుకే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మళ్లీ ప్రారంభించారు లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాంఈ కార్యక్రమానికి బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

**మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య**




విశ్వంభర, పరిగి: మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు శాంతినగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ఆధ్వర్యంలో తడి పొడి చెత్త పై ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను మున్సిపాలిటీ వాహనంలో వేరువేరుగా వేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, క్లాత్ తో గాని జనపనాలతో చేసిన బ్యాగులు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ దశరథం,వార్డు ఆఫీసర్స్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

విశ్వంభర, ఘట్కేసర్ః మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అంకుషాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని. చెట్ల కొమ్మల కత్తిరింపు కారణంగా గురువారం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అగ్రికల్చర్ ప్రశాంత్ నగర్ కాలనీ ఎన్ ఎఫ్ సి నగర్ బొక్కొనిగూడ ఎదులాబాద్ రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు శివారెడ్డి కూడా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ మూడు గంటల నుండి ఐదు గంటల వరకు ఘనపూర్ యన్నంపేట్ ఇండస్ట్రీ ఏరియా లో విద్యుత్ ని నిలిపివేస్తున్నట్లు ఏ ఈ యశ్వంత్ కుమార్ తెలియజేశారు.

# సాయి సన్నిధిలో నేడే వరుణ యాగం



విశ్వంభర, చింతపల్లిః చింతపల్లి మండల వ్యాప్తంగా గత నెల రోజులుగా వర్ష సూచనలు లేకపోవడంతో రైతున్నలు విలవిల్లాడుతున్నారు. దేశానికి వెన్నెముక లాంటి రైతు సుఖ సంతోషాలతో ఉన్నప్పుడే దేశం సస్యశ్యామలంగా విలసిల్లుతుందని అందుకోసం మానవమాత్రంగా మనం చేయాల్సిన క్రియలను చేయడం సబబుగా ఉంటుందన్న మంచి ఆలోచనతో చింతపల్లి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో నేడు గురువారం తెల్లవారుజామున నుండి వరుణ యాగం, వరుణ హోమం, వరుణ జపం కార్యక్రమాలు మరియు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఆలయంలో కొలువై ఉన్న బాబా వారికి సహస్రఘటాభిషేకం భక్తులచే అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని పరిసర గ్రామ ప్రజలు, రైతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరుణ యాగాన్ని వీక్షించి, అభిషేకంలో పాల్గొని ఆనందించాలని శ్రీ సాయి సన్నిధి ఛైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు.

# ఆధార్ మెగా క్యాంపు తేదీలను పొడిగించాలి



విశ్వంభర, భద్రాచలంః భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న మెగా ఆధార్ కార్డు క్యాంపు తేదీలను పొడిగించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఆయన తెలిపిన ప్రకారం, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కేంద్రంగా ఏర్పాటు చేసిన మెగా ఆధార్ క్యాంపులో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారాన్ని కోరుతున్నారు. అయితే భారీగా ప్రజలు రావడం వల్ల ఇంకా అనేకమందికి ఆధార్ సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు.ప్రజలు ఆధార్ కార్డులో పేరు మార్పులు, జన్మతేది సవరణ, చిరునామా మార్పులు, పిల్లలకు కొత్త ఆధార్ జారీ వంటి సమస్యల పరిష్కారం కోసం క్యాంపుకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆధార్ అప్డేట్ కోసం వచ్చినవారిలో చాలామందికి అవసరమైన ఇతర రెవెన్యూ సర్టిఫికెట్లు లేకపోవడంతో తిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధార్ మెగా క్యాంపు తేదీలను కనీసం మూడు రోజులు పొడిగించాలి అని గడ్డం స్వామి కోరారు. అలాగే, క్యాంపును ముగించకుండా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఆధార్ సేవా కేంద్రంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**విశ్వం భర, వలిగొండః** యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గంగదారి ఉపేందర్ కుటుంభాన్ని పరామర్శించి ముగ్గురి పిల్లలకు దైర్యం చెప్పి వారి చదువులకు సహాకారం అందజేస్తామని 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ%శీ% మైనార్టీ నాయకుడు. యండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జంగయ్య గౌడ్ కు మూడు రంగుల తలపగాపెట్టి కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్,నారాయణ పురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విరమల్ల వెంకటేష్ గౌడ్, జక్కిడిబాల్ రెడ్డి,రత్తుపల్లి యాదయ్య,రాసాల వెంకటేష్,అందే యాదయ్య యాదవ్,శంకర్ గౌడ్, యండి.వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# సుశీలమ్మ కుటుంబానికి పరామర్శ



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట మండలంకేసారం గ్రామం మాజీ సర్పంచ్ దండ సుశీలమ్మని కుటుం బాన్ని పరామర్శించిన సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యా యాదవ్,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు



**విశ్వంభర, కడ్తాల్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యానికి గురైందని, ప్రజా పాలన పేరుతో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ తో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, బీఆర్ఎస్ నేత జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు పరిపాలనపై సరైన అవగాహన లేక రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కెసిఆర్ పాలనతో పోలిస్తే రేవంత్ పాలన నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ జైపాల్ యాదవ్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి గుణపాఠం చెప్తారన్న నమ్మకం ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామానికి చెందిన మర్ల రాజేందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసీఆర్ పై నమ్మకంతో గులాబీ గూటికి చేరిన రాజేందర్ యాదవ్‌కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీ నేతలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, భాగ్యమ్మ, జంగయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు జలీల్,చందు సోమ్లా, కిషన్, జగన్, రాజేష్, శ్రీకాంత్, లచ్చిరాం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరీ రూపంలో అమ్మవారి దర్శనం



**విశ్వంభర, గౌలిపురః**ఆషాడ మాసం బోనాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీ శ్రీ కోటమైసమ్మ గౌలిపుర దేవాలయంలో శాఖంబారి రూపంలో భాగంగా గుంటి కుమార్ గుంటి భాగ్య లక్ష్మి దంపతులు అమ్మవారి అలంకరణ కోసం 40కేజీ లు కూరగాయలు ఉపయోగించి నా రని గోవర్ధన్ మురళి పూజారి తెలిపారు, గత 15సంవత్సరాలనుండి క్రమం తప్పకుండ నిర్వహించడం అమ్మ వారి కృప అని చెప్పుకొచ్చారు. గుంటి కుమార్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో 15సంవత్సరాలు కావడం చాలా సంతోషం గా ఉందని మనసులో అనుకున్న,ప్రతి సంవత్సర కూరగాయలు తో అలంకరణ చేయాలనీ అనుకన్నాను అంటూ సంతోషం వ్యక్తం చేసారు.ఇలా ప్రతి సంవత్సర%శీ% జరుగుతుందడం అమ్మ వారి కృప అంటూ చెప్పుకొచ్చారు.

# కల్లు బట్టి తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు

**మంచిర్యాల అర్బన్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో నిర్వహిస్తున్న కల్లు బట్టి తయారీ కేంద్రం పై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధ వారం ఆకస్మికంగా దాడులు చేశారు. తయారీ కేంద్రంలో లభించిన తెల్లకల్లు శాంపిల్లను సేకరించారు. బాటిళ్లకు నిబంధనల ప్రకారం సీల్ వేసి సీజ్ చేశారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్సు సీఐ సమ్మయ్య మాట్లాడుతూ కొన్ని రోజు లుగా హైదరాబాద్‌లో జరిగిన కల్తీ కల్లు ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. సేకరించిన తెల్ల కల్లు బాటిళ్లను సీజ్ చేసి నిజామాబాద్‌లోని కెమికల్ ల్యాబ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. అక్కడి నుంచి వచ్చే రిపోర్ట్ ఆధారంగా తదు పరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎక్సైజ్ సిబ్బంది సాగర్, రమేశ్, కవిత పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డివి నీతిమాలిన రాజకీయాలు

**విశ్వంభర, సూర్యాపేట:** ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు చేసి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా పని చేస్తున్న మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు యావత్ తెలంగాణ సమాజం సిగ్గు పడుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో దొంగవి నువ్వు నిఖార్సైన ఉద్యమ నేత పేదల పక్షాన పోరాడే మహా నాయకుడు జగదీష్ రెడ్డి పై నిందారోపణలు చేయడం నీ నీతిమాలిన చర్యకు నిదర్శనం అన్నారు. తుంగతుర్తి సూర్యాపేట కోదాడ ప్రాంతాలకు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించి చెరువులు కుంటలు నింపి దేశంలోనే అత్యధిక పంట దిగుబడి సాధించి ప్రతి గింజకు మద్దతు ధర ఇచ్చిన ఘనత జగదీష్ రెడ్డిది అనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. రెండున్నరెండ్లుగా కాళేశ్వరం నీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెట్టి వ్యవసాయని నాశనం చేసిన దుర్మార్గులు మీరని అన్నారు. తుంగతుర్తిలో 30 సంవత్సరాలుగా హత్యా రాజకీయాలతో సమాధులు మిగిల్చారని నేడు మీ పాలన చూసి వీరి కోసమా మేము చనిపోయిందని వారి ఆత్మలు ఘోషిస్తున్నాయన్నారు. గతంలో అవినీతిమయ పాలన పేదలను దోపిడీ చేసిన 2014కు ముందు ఉన్న చరిత్ర తిరిగి పునరావృతం అవుతుందన్నారు. వేలకోట్లతో ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసి సాగు తాగునీరు కల్పించి మౌలిక వసతులు అందించిన ఘనత జగదీష్ రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి పదవికి వన్నెతెచ్చేలా కాకుండా దిగజార్చేలా మాట్లాడడం నీకు మాత్రమే సాధ్యమవుతుందని నీల ఎత్తు పొడుగు ఉన్న జిల్లా నాయకులు కుటుంబ పాలన సాగించి ప్రజలను దోచుకున్నారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు మెడికల్ కళాశాలలు, 30 వేల కోట్లతో యాదాద్రి పవర్ ప్లాంట్, యాదగిరిగుట్ట పునర్నిర్మాణంతో పాటు ఎస్సారెస్పీ ద్వారా చివరి పంటకు సాగునీరు అందించే కృష్ణ కింద రెండు పంటలకు నీరు అందించిన మా నాయకుడు జగదీష్ రెడ్డి అన్నారు.. అలాగే ఫ్లోరిన్తో వయసు మీద పడి కాళ్ళు వంకర పోతే కేసీఆర్ తో మాట్లాడి స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు అందించి ఫ్లోరైడ్ రహిత జిల్లాగా కేంద్రంతో అవార్డు అందుకుంది నిజం కాదా అన్నారు. జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధిలో ఒక శాతమైన మీరు చేసి ఉంటే ఎవరి అభివృద్ధి ఏంతో చర్చకు వస్తే తేల్చుకుందామని సవాల్ విసిరారు. నువ్వు కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నావని మేము 2001లోనే ఇచ్చామని అందుకు సంబంధించిన అన్ని ఆధారాలను మా నాయకుడు జగదీష్ రెడ్డి మీడియాకు తెలపడం జరిగిందన్నారు. తప్పుడు హామీలతో రైతులను నిరుద్యోగులను మహిళలను విద్యార్థులను మోసం చేయడమే కాకుండా ప్రధాన ప్రతిపక్షంగా పనిచేస్తున్న నాయకులపై నిరాధారమైన విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా నాయకుడు జగదీష్ రెడ్డి పై అనుచితంగా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని బేసరత్తుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్లు సుంకరి రమేష్, బత్తుల రమేష్, మడిపల్లి విక్రమ్, నాయకులు తూడి నరసింహా రావు, బత్తుల ప్రసాద్, రేణు బాబు, మద్ది శ్రీనివాస్, దొండ శ్రీను తదితరులు ఉన్నారు.



# రాజానాలను తలదన్నేలా జగన్ నటన నక్కా ఆనంద సెటైర్



**అమరావతి, జులై 16:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు. మీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మానభంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటారా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా.. కోర్టుకు వెళ్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామకృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం మరిచారా అంటూ మండిపడ్డారు. వైసీపీ డ్రామా కంపెనీ..అప్పులు చేసింది చాలక.. ఇంకా విమర్శలు చేస్తున్నావా అంటూ చివాట్లు పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టుకుంటే మంచిదంటూ కామెంట్స్ చేశారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు ఛీకొట్టినా.. ఇంకా సిగ్గు లేకుండా కామెంట్లు చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అవసాన దశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతోనే వైసీపీ అనే డ్రామా కంపెనీని జగన్ నడుపుతున్నారన్నారు. పోలీసుల మనో భావాలు దెబ్బతీసేలా జగన్ నిరంతరం మాట్లా డుతున్నారని.. ఓ డీఐజీని మాఫియా డాన్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చీటికి మాటికి ప్రెస్‌మీట్లు పెట్టిన పోలీస్ అధికా రుల సంఘం ప్రతినిధులు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పోలీ సులను జగన్ దూషిస్తుంటే.. పోలీస్ అధికారుల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడో 25వ ర్యాంక్‌లో ఉన్న అధికారిని డీజీపీని చేసి.. జగన్ తన పబ్బం గడుపు కున్నారని విరుచుకుపడ్డారు. పోలీసులను జగన్ తన రాజకీయ కక్షలకు వాడుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకుంటే పోలీసులకు కారాగార వాసం దక్కిందని... పీఎస్సార్ ఆంజనే యులు వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తుచేశారు.వారంతా సైకో బ్యాచే..లోకేష్ సభలను.. పాదయాత్రను అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. మాట్లాడే మైక్ లాక్కున్నారని.. నించున్న స్టూల్ గుంజేశారని అప్పటి సంఘటనలు గుర్తు చేశారు టీడీపీ నేత. చంద్రబాబు ఇంటి గేటును తాళ్లతో కట్టి బయటకు రాకుండా చేసిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. నా బీసీలు.. నా ఎస్సీలని జగన్ అన్నారని.. వారెవరూ జగన్‌కు ఓటేయలేదన్నారు. బీసీలను బానిసలుగా.. ఎస్సీలను అంటరానివారిగా చూశారని వ్యాఖ్యలు చేశారు. బడుగులపై జగన్ హయాంలో దమనకాండ జరిగిందని తెలిపారు. సొంత సామాజిక వర్గం అయితే గుమ్మం లోపలికి.. వేరే వాళ్లు అయితే తన ముందు చెప్పులు కూడా వేసుకోకూడదన్నట్టు జగన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. దొంగ కేసులు ఎలా పెట్టించాలో.. జగన్‌కు తెలిసినంతగా ఎవరికైనా తెలుసా అని నిలదీవారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేయించి.. చితకబాదించారని.. ఎంపీని నాలుగున్నరేళ్లు నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జగన్ సభలకు వచ్చేది జనం కాదని.. సైకో బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు కూడా సిద్ధం సిద్ధం అని సభలకు జనాన్ని తెచ్చారని.. ఆ సభలకు వచ్చిన వారు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధమని చెప్పారని.. అదే రుజువు అయిందని టీడీపీ నేత చెప్పారు.అదే జగన్ అజెండా..కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధరలు వస్తున్నాయంటూ చెప్పడం మరో బూటకపు మాట అంటూ కొట్టిపారేశారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధర ఉంటే.. తమ దగ్గరున్న మామిడి పంటను కొనుగోలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు లేఖ రాస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటే.. జగన్ ఇన్ని పర్యటనలు చేయగలరా అని నిలదీశారు. 'జగన్ హయాంలో మమ్మల్ని రోడ్డెక్కనిచ్చారా..? పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండానే అడ్డుకున్నారు. చంద్రబాబు మొదలుకుని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని, ధూళిపాళ్ల నరేంద్ర వంటి వారిని చాలా మందిని అరెస్ట్ చేయించారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పబ్జీ ఆడుకున్నారని.. ఇప్పుడు కూడా ఆ పని చేస్తే.. జగన్‌కున్న ఫ్రస్ట్రేషన్ తగ్గుతుందంటూ సెటైర్ విసిరారు. బెట్టింగ్ మాఫియాను, బ్లేడ్ బ్యాచ్‌ను పరామర్శించేందుకు వెళ్తున్నారని.. జగన్ దొంగ పరామర్శ యాత్రలను ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే జగన్ అజెండా అంటూ వ్యాఖ్యలు చేశారు. అమర్ రాజా బ్యాటరీ, లులు గ్రూపు, కాగ్నిజెంట్ కంపెనీలే కాదు.. చివరకు డ్రాయర్ల కంపెనీని కూడా జగన్ తరిమేశారంటూ ఫైర్ అయ్యారు. జగన్ పనికి మాలిన వాడని... ప్రజా జీవితానికి పనికి రాడని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చారని నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు.

# అసలు, సిసలు సైకో పార్టీ వైసీపీ కోటంరెడ్డి ఫైర్



**నెల్లూరు, జులై 16:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపె నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సమావేశంలో ప్రజల సమస్యలపై కాకుండా అబద్ధాలు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. టీడీపీ సైకోల పార్టీ కాదని.. వైసీపీ సైకో పార్టీ అని గుర్తించే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశార న్నారు. అంతే కాకుండా ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డిని జగన్ ప్రశంసించడం కూడా ఆశ్చర్యకరమే అంటూ ఎద్దేవా చేశారు. జగన్ మాటలు వినడానికే కంపరంగా ఉన్నాయంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోస్ట్ చేశారు.కోటంరెడ్డి ట్విట్టర్ పోస్ట్..'వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి విలేకరుల సమావేశం అంటే ప్రజా సమస్యలు ప్రస్తావిస్తారని, రాష్ట్రానికి మేలు చేసేవి చేస్తారని భావించా. కానీ అబద్ధాలతో కూడిన మాటలు ఆశ్చర్యం వేసింది. ఆంధ్రప్రదేశ్ ఆటవిక రాజ్యంగా తయారైందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి అన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌ను ఆటవిక రాజ్యం చేసింది జగన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తుంది చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీని సైకోల పార్టీగా జగన్ రెడ్డి అన్నారు. కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అసలు, సిసలు సైకో పార్టీగా వైసీపీని గుర్తించి 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా బుద్ధి రాలేదు. అత్యంత ఆశ్చర్యకరం జగన్ రెడ్డి అబద్ధాలకు సైకో చర్యలకు పరాకాష్ట ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డిని మచ్చలేని అధికారిగా జగన్ ప్రశంసించడం. ధనుంజయరెడ్డి లాంటి మంచి అధికారిని కూడా వేధిస్తున్నారన్న జగన్ మాటలు వినడానికే కంపరంగా ఉంది. అయ్యా జగన్ రెడ్డి నీకు ధనుంజయ్ రెడ్డి మీద అంత ప్రేమ ఉంటే, ధనుంజయ్ రెడ్డి ఏ తప్పు చేయలేదు, తప్పు చేస్తే కేసు నమోదు చేయమని సీబీఐకి లేఖ రాయగలవా..? సూటిగా, స్పష్టంగా నా ప్రశ్నకు జగన్ రెడ్డి సమాధానం చెప్పగలిగితే సంతోషం' అంటూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ట్వీట్ చేశారు.

# వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు: మంత్రి ఆనం

**నెల్లూరు, జులై 16:** ఏపీలో సుపరిపాలన తొలి అడుగు పెద్ద ఎత్తున జరుగుతోందని.. సూపర్ సిక్స్ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మర్రిపాడు మండలంలో రూ.4.62 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థా పనలు జరిగాయన్నారు. ఆత్మకూరులో 42 వేల కుటుంబాలను కలిశామని.. మిగిలిన కుటుంబాలను కూడా కలుస్తామని తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఆత్మకూరుకు తాగు, సాగునీరు అందించేందుకు రూ.1800 కోట్లతో హైలెవల్ కెనాల్ తెచ్చామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పనులు నిలిపేయగా, ఇప్పుడు మళ్లీ పనులు ప్రారంభించామన్నారు. హై లెవల్ కెనాల్‌తో లక్ష కుటుంబాలకు సాగునీరు, తాగునీరు అందించవచ్చని మంత్రి వెల్లడించారు.రూ.549 కోట్లతో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయన్నారు. కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పలు మెట్ట ప్రాంతాలకు వెలుగొండతో మేలు జరుగుతుందన్నారు. కేంద్రం జలజీవన్ మిషన్‌కు గతంలో రూ.28 వేల కోట్ల నిధులు ఇచ్చిందని.. కానీ గత ప్రభుత్వం దున్నపోతు మీద వానపడ్డట్టు వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ప్రధాని మోదీతో చర్చించి, మరో రెండేళ్ల కాలం పొడిగించేలా చేశారని తెలిపారు. సోమశిల నీటిని మర్రిపాడు ప్రజలకు అందించి, వారి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రూ.10.5 లక్షల కోట్ల భారం ఇచ్చి వెళ్లిందని... ఓ వైపు ఆ అప్పులు తీరుస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. హింద్రీనీవా ప్రాజెక్ట్‌కు రూ.3900 కోట్లు కేటాయించారని.. హింద్రీనీవాను కుప్పం వద్ద కావేరీ నదిలో కలపబోతున్నామని చెప్పారు. వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు సాగుతున్నామన్నారు. రౌడీయిజం, గూండాయి జం, గంజాయి బ్యాచ్‌లు, మాఫియాలు పెట్రేగిపోతున్నాయని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా కాలేజీలు, స్కూళ్ల వద్ద తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని... యువత ఉపాధికి గండికొట్టిందని మండిపడ్డారు. ఆత్మకూరులో ఆగస్టు 1న 50 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని తెలిపారు. 1200 నుంచి 1400 మందికి స్పాట్‌లో ఉద్యోగాలు ఇవ్వనున్నారని.యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.



www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర

# 'వార్ 2' కొత్త పోస్టర్ షేర్ చేసిన తారక్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ 'వార్ 2'. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కి ఇది సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే.

ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనున్నారు. తారక్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఈ సినిమా విడుదలకు ఇంకా 30 రోజులే ఉందని తెలుపుతూ.. చిత్రం బృందం కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది. తాజాగా ఈ పోస్టర్‌ను 'ఎక్స్' వేదికగా తారక్ షేర్ చేశారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన కియారా-సిద్ధార్థ్



బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా, నటి కియారా అద్వాణీలకు తల్లిదండ్రులుగా ప్రమోషన్ వచ్చింది. కియారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ జంట సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ముంబై రిలియన్స్ ఆస్పత్రిలో కియారా ప్రసవించింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీలు, అభిమానులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు 2025 ఫిబ్రవరిలో ఈ జంట ప్రకటించారు. 2021లో విడుదలైన 'షేర్షా' అనే చిత్రంలో సిద్ధార్థ్, కియారా కలిసి నటించారు. ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయమే ప్రేమకు, ఆ తర్వాత పెళ్లికి దారి తీసింది.'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో కియారా తన ప్రేమ కథను పంచుకుంది. ఇటలీలో సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని తెలిపింది. దీంతో 2023, ఫిబ్రవరి 7న వీరి వివాహం జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే.. కియారా త్వరలో ఎన్టిఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న 'వార్-2' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. సిద్ధార్థ్, జాన్వీ కపూర్‌తో కలిసి 'పరమ్ సుందరి' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు అరునాబ్ కుమార్ దర్శకత్వంలో 'వివాన్: ది ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లో సిద్ధార్థ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు.

# విద్యా వ్యవస్థను మార్చిన సినిమా.. ప్రభుత్వాల్లో కదలిక





సినిమా ఇండస్ట్రీ సమాజంలో ఎంతో కొంత మార్పును తీసుకు వస్తుంది. హీరోల పాత్రల ప్రభావం యూత్ పై ఎక్కువగా ఉంటుంది. చాలా మంది కుర్రాళ్లు సినిమాల్లోని హీరోల పాత్రలను ఆదర్శంగా తీసుకుని మంచి పనులు లేదా చెడు పనులు చేయడం మనం చూస్తూ ఉంటాం. అయితే ప్రభుత్వాలు, వ్యవస్థలు సినిమాలను ఆదర్శంగా తీసుకోవడం ఎక్కడా జరగలేదు. సినిమాల్లో వచ్చే సన్నివేశాలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్న సందర్భం ఎక్కడా లేదు. అయితే గత ఏడాది చివర్లో వచ్చిన ఒక మలయాళ సినిమా మొత్తం ప్రభుత్వ విధానాలను మార్చేస్తుంది. వందల ఏళ్లుగా ఉన్న విద్యా వ్యవస్థ తీరును మార్చేసింది. మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' అనే సినిమా పాఠశాల విద్య గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలా ఉంటారు అనే విషయాన్ని చూపిస్తూ సినిమా కథ సాగుతుంది. నలుగురు అల్లరి పిల్లల గురించి ఈ సినిమా కథ. వారిని సక్రమమైన మార్గంలో పెట్టే కథాంశంతో ఆ సినిమా సాగింది. శ్రీకుట్టన్ హీరోగా నటించిన ఈ సినిమాకు వినేష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు. పీఎస్ జయహరి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో బ్యాక్ బేంచ్ సిస్టంను తొలగించాలని చక్కని స్క్రీన్‌ప్లేతో చెప్పడం జరిగింది. బ్యాక్ బెంచ్‌ల్లో ఉన్న విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చూపించడం లేదు. బ్యాక్ బెంచర్స్ అంటే చదువురాని వారు అనే అభిప్రాయం పడిపోయింది. ఆ విషయాన్ని హైలైట్‌గా చేస్తూ ఆ సినిమాను చేయడం జరిగింది. గత ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన స్థానార్థి శ్రీకుట్టన్ సినిమా కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేలా చేసింది. క్లాస్ రూంలో బెంచ్‌లు ఇకపై యూ ఆకారంలో ఉండేలా నిర్ణయం తీసుకుంది. బ్యాక్ బెంచ్ అనేది లేకుండా స్కూల్స్ ని అన్ని క్లాస్‌ల్లో బెంచ్‌ల ఏర్పాటును కేరళ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇప్పటికే చాలా స్కూల్స్ లో బ్యాక్ బెంచ్ లు లేకుండా చేసింది. కేరళలో ఇలాంటి విద్యా వ్యవస్థ మార్పులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. అయితే ఇప్పుడు ఈ మార్పు తెలుగు రాష్ట్రాల్లోనూ వచ్చే అవకాశం కనిపిస్తుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన గొప్ప నిర్ణయం తీసుకుని బ్యాక్ బెంచ్‌లు లేకుండా చేశారు. ఇటీవల కలెక్టర్ దాసరి హరి చందన సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా పలు రకాల సూచనలు స్కూల్ ప్రిన్సిపల్‌కి ఆమె చేశారు. అందులో ప్రధానంగా క్లాస్‌లోని బెంచ్‌లు ఒకదాని వెనుక ఒకటి కాకుండా సమాంతరంగా టీచర్‌కి అన్ని సమ దూరంలో ఉండేవిధంగా ప్లాన్ చేశారు. ఈ వ్యవస్థ వల్ల పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, బ్యాక్ బెంచర్స్ అనే ఆలోచన తగ్గుతుందని, ముందు బెంచ్ పిల్లలతో సమానంగా తాము ఉన్నామని వారు అనుకుంటారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి విద్యాలో ముందుకు సాగుతారని విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని స్కూల్స్‌లోనూ ఈ బ్యాక్ బెంచ్ అనేది లేకుండా చేయాల్సిన అవసరం ఉందని విద్యా వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకాశవాణితో పాన్ ఇండియా స్టార్!



'కాంతార'తో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి తనని తానే పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించుకున్నాడు. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన ఆసినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. స్వీయా దర్శకత్వంలో తెరకెక్కించి తొలి సినిమాతోనే టాలీవుడ్ లో పెద్ద స్టార్గా ఎదిగాడు. ఇప్పుడతడితో బడా నిర్మాణ సంస్థలే సినిమాలు నిర్మిస్తున్నాయి. కాంతార చాప్టర్ వన్‌కోసం హెూంబలే ఫిల్మ్స్ 200 కోట్లు ఖర్చు చేస్తుందంటే రిషబ్ శెట్టిని వాళ్లెంతగా నమ్మారు ? అన్నది అద్దం పడుతుంది. అలాగే హనుమాన్‌సీక్వెల్ గా రూపొందుతున్న జైహనుమాన్‌లో నటిస్తున్నాడు. ఎంతో మంది నటులు ఉన్న ప్రశాంత్ వర్మ ఏరి కోరి మరీ రిషబెట్ శెట్టిని తీసుకున్నాడు. అలాగే బాలీవుడ్ లో ఛత్రపతి శివాజీ మహరాజ్ స్టోరీని రిషబ్ శెట్టి తెరకెక్కిస్తున్నాడు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతున్నాయంటే? కేవలం అతడిలో ఉన్న ప్రతిభతోనే అన్నది సుస్పష్టం. స్టోరీలు..పాత్రల పరంగా రిషబ్ శెట్టి థింకింగ్ ప్రోసస్ యూనిక్ గా ఉంటుంది. రొటీన్ సినిమాలు...రెగ్యులర్ కమర్శియల్ చిత్రాలకు భిన్నంగా ప్రయత్నించం అతడు ప్రత్యేకత. అందుకే అతడిని నమ్మి నిర్మాతలు వందల కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. సాధారణంగా పెద్ద స్టార్ అయితే తప్ప ఇంత మొత్తంలో ఇన్వెస్ట్ చేయరు. కానీ రిషబ్ శెట్టి మల్టీ ట్యాలెంటెడ్ పర్సనాల్టీ. నటనతో పాటు డైరెక్షన్ చేస్తాడు. సొంతంగా కథల్ని తానే రాసుకుంటాడు. ఇలాంటి క్వాలిటీలు ఉన్న రేర్ ఆర్టిస్ట్ కావడంతో నిర్మాతలు నమ్మకంగా ముందుకెళ్తున్నారు.

# వీరమల్లు.. క్రిష్ కూడా బిజీబిజీగా..

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి గురించి అందరికీ తెలిసిందే. తన మేకింగ్ అండ్ టేకింగ్ తో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఘాటీ మూవీతో బిజీగా ఉన్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. అయితే దాని కన్నా ముందు క్రిష్ దర్శకత్వం వహించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించారు. భారీ బడ్జెట్ తో ఏఎం రత్నం దర్శకత్వం వహించిన ఆ చిత్రం.. ఇప్పుడు జులై 24న రిలీజ్ కానుంది. ఐదేళ్ల పాటు సెట్స్ పై ఉన్న ఆ మూవీ.. థియేటర్స్ లో మరో ఎనిమిది రోజుల్లో సందడి చేయనుంది. దీంతో ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. అయితే క్రిష్.. వీరమల్లు మూవీకి ముందు దర్శకుడిగా వ్యవహరించారు. మూడేళ్ల పాటు పనిచేశారు. షూటింగ్ ను చాలా వరకు కంప్లీట్ చేశారు. స్క్రిప్ట్ ను సినిమా రూపంలో మార్చారు. ఆ తర్వాత అనూహ్యంగా ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు క్రిష్. దీంతో జ్యోతి కృష్ణ ఆ బాధ్యతలు తీసుకుని సినిమాను కంప్లీట్ చేశారు. కానీ క్రిష్ ను మాత్రం ఎవరూ మర్చిపోరు. సినిమాకు సంబంధించిన పూర్తి అవగాహన ఆయనకు ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఎందుకంటే 75 శాతం చిత్రీకరణ పూర్తి చేశారని టాక్ ఉంది.అయితే ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ టైమ్ లో ఆయన కనపడకపోవడంతో సినీ ప్రియులు, అభిమానులు ఫీల్ అవుతున్నారు. ఒక్కటంటే ఒక్క ఈవెంట్ లో కూడా సందడి చేయకపోవడంతో పెద్ద లోటుగా భావిస్తున్నారు. కనీసం ఒక్క ఇంటర్వ్యూ అయినా ఇస్తారని ఆశించినా.. అది కూడా లేదని నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. కానీ ప్రమోషన్స్ కు వచ్చినా రాకపోయినా కష్టాన్ని ఎప్పుడూ మర్చిపోమని అంటున్నారు. అదే సమయంలో క్రిష్ కు ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనే అంత టైమ్ లేదని మరికొందరు చెబుతున్నారు. ఎందుకంటే ఆయన తెరకెక్కిస్తున్న ఘాటీ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో కొత్త డేట్ ప్రకటించలేదు. దీంతో వాటిని దగ్గరుండి పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. అందుకే వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనడం లేదని సమాచారం.



# దిష్టి తగిలేలా మెగా కపుల్

టాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్స్‌లో మెగా హీరో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠి దంపతులు ఉంటారు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ 2023లో ఇటలీలోని టస్కానీలో వివాహం చేసుకున్నారు. మెగా ఫ్యామిలీ తో పాటు సన్నిహితలు, స్నేహితులు ఈ వివాహానికి హాజరు అయ్యారు. పెళ్లి తంతు వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరిద్దరు కలిసి ఉన్న ప్రతి ఫోటో నెట్టింట వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ మధ్య కాలంలో వరుణ్-లావణ్య త్రిపాఠి కలిసి ఉన్న పోటో సోషల్ మీడియా ద్వారా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వరుణ్-లావణ్యల కొత్త ఫోటో సోషల్ మీడియా ద్వారా వచ్చింది. ఎప్పటిలాగే ఈ ఫోటోకు నెటిజన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేసుకుంటూ లైక్ చేస్తున్నారు. మరికొందరు ఈ ఫోటోలో ఇద్దరు చాలా బాగున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. లావణ్య త్రిపాఠి ప్రస్తుతం గర్భంతో ఉన్న విషయం తెల్సిందే. మే నెలలో వీరు తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దాంతో అతి త్వరలోనే మెగా ఫ్యామిలీ ఇంట కొత్త మెంబర్ యాడ్ కాబోతున్నాడు. లావణ్య గర్భవతిగా ఉన్న ఈ సమయంలో మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలో వీరిద్దరినీ చూస్తే ఎవరి దిష్టి అయినా తగిలేలా ఉందని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మృతి



టాలీవుడ్ హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో నిన్న రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. దీంతో రవితేజ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలిసిన టాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రవితేజ సన్నిహితులు, ఇతర నటులు ఉదయాన్నే ఆయన ఇంటికి చేరుకుని రాజగోపాల్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు.

Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwam hara.daily@gmail.com